రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY

గత రెండు సవత్సరాలుగా ఆదరించిన
పాఠకులకు, ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు కృతజ్ఞతలు
ఎడిటర్ - చల్లా శ్రీకాంత్,
చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 178 | బుధవారం 11 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 178 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 11 WEDNESDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00

తెలుగు రాష్ట్రాలపై యుద్ధ ప్రభావం.. తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం

హైదరాబాద్: గ్యాస్ కొరత తెలుగు రాష్ట్రాలలోని హోటల్ పరిశ్రమపై కూడా పడింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఇప్పటికే బెంగళూరు, ముంబై, ఢిల్లీలలో పలు హోటళ్లు తాత్కాలికంగా మూతబడిన విషయం తెలిసిందే. వాణిజ్య గ్యాస్ సిలిండర్ కొరత ప్రభావం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని హోటళ్లపై కూడా పడింది. హోటళ్లకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని డీలర్లను పెట్రోలియం కంపెనీలు ఆదేశించాయి. దీనితో హోటల్, రెస్టారెంట్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు.కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిపివేయడంతో తమ వ్యాపారానికి గండిపడిందని తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వాలు ప్రత్యామ్నాయాలు చూపించకపోతే రాష్ట్రవ్యాప్తంగా హోటళ్ల బంద్ నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లో తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్యాస్ కొరతతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాణిజ్య సిలిండర్ల కొరత తీవ్రంగా ఉందని విశాఖ హోటల్ మర్చంట్ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. సిలిండర్ల సరఫరా రేపటి నుంచి మరింత తగ్గవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఇప్పటి వరకు బ్లాక్ మార్కెట్ నడుస్తోందని, పరిస్థితి ఇలాగే ఉంటే నిర్వహణ కష్టంగా మారుతుందని అన్నారు. వాణిజ్య సిలిండర్ల కొరతపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. గ్యాస్ కొరత లేకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చూడాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీని వీడే అంశంపై కీలక వ్యాఖ్యలు చేసిన జీవన్ రెడ్డి

హైదరాబాద్: జగిత్యాల రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలంగా కీలక నేతగా ఉన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పార్టీ మారుతున్నారనే వార్తలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన ఈరోజు చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కలకలం రేపుతున్నాయి.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పార్టీలో, ప్రభుత్వ ప్రోటోకాల్‌లో అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల జరిగిన జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు సాధించకపోవడానికి ఎమ్మెల్యే సంజయ్ కుమారే కారణమని ఆయన గతంలోనే నేరుగా ఆరోపించారు. 'ఇంకెంత కాలం ఈ అవమానాలు భరించాలి?' అని ప్రశ్నిస్తూ, పార్టీలో తనకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతానికి తాను కాంగ్రెస్ లో కొనసాగాలా? వద్దా? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోలేదని... తన అనుచరులు, కార్యకర్తలతో చర్చించిన తర్వాతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని స్పష్టం చేశారు. ఏదైనా మీకు చెప్పే చేస్తానని మీడియాను ఉద్దేశించి అన్నారు.

చైనా ఓకే... ఎఫ్‌డీఐలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై, చైనాతో సహా మన దేశంతో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలలో సడలింపులకు సిద్ధమైనట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. 2020లో గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో చైనాతో సంబంధాలు దెబ్బతిన్నాయి.ఈ క్రమంలో చైనాకు చెందిన టిక్ టాక్, వియ్ చాట్ వంటి 200 యాప్‌లను భారత ప్రభుత్వం నిషేధించింది. ప్రముఖ చైనా ఎలక్ట్రానిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను కూడా కేంద్రం తిరస్కరించింది. చైనా నుంచి వచ్చే ఎఫ్‌డీఐలపై నిబంధనలను కఠినతరం చేసింది.సరిహద్దు దేశాల నుంచి వచ్చే పెట్టుబడులపై 2020లో ప్రెస్ నోట్ 3ని విడుదల చేసింది. దీని ప్రకారం ఏ భారత సంస్థలోనైనా సరిహద్దు దేశాల సంస్థలు పెట్టుబడులు పెడితే ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏమిటి?: బండి సంజయ్

హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగునీటి కాలువ పనుల కోసం ఆందోళన బాట పట్టిన రైతులను పోలీసులు అరెస్టు చేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. తమ పొలాలకు నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలాలకు సాగునీరు అందించే 11వ ప్యాకేజీ (ఎల్ఎం 4, ఎల్ఎం 6) కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కాలువ పనుల కోసం రూ. 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా, ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై బండి సంజయ్ విస్మయం వ్యక్తం చేశారు. ఈ పనులు గనుక పూర్తయి ఉంటే దాదాపు 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ ఒక 'రైతు ద్రోహి' అని ఆయన ఘాటుగా విమర్శించారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ వైఫల్యాల వల్లే రైతులు పంటలు నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు మద్దతుగా నిలిచిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. రైతులపై అక్రమ కేసులు నమోదు చేస్తే ఊరుకునేది లేదని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని హెచ్చరించారు. రైతుల డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీ అండగా ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి కాలువ పనులు ప్రారంభించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

హైదరాబాద్: తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ప్రభాకర్ రావుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఆయనకు అరెస్ట్ నుంచి మినహాయింపు ఇస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ వెసులుబాటుతో పాటు కోర్టు కొన్ని కఠినమైన షరతులను కూడా విధించింది.సిట్ విచారణకు ప్రభాకర్ రావు పూర్తిస్థాయిలో సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేసులోని సాక్ష్యాలను గానీ, ఆధారాలను గానీ తారుమారు చేసే ప్రయత్నం చేస్తే బెయిల్ వెంటనే రద్దవుతుందని హెచ్చరించింది. కోర్టు అనుమతి లేకుండా రాష్ట్రం, దేశం విడిచి వెళ్లకూడదని స్పష్టం చేసింది.కేసు వివరాల్లోకి వెళితే... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే ఆరోపణలతో రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత కేసు నమోదయింది. అప్పట్లో ఇంటెలిజెన్స్ ఐజీగా ఉన్న ప్రభాకర్ రావు పర్యవేక్షణలోనే ఈ ప్రక్రియ సాగిందని సిట్ తన దర్యాప్తులో గుర్తించింది. ఇప్పటికే ఈ కేసులో ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు వంటి ఉన్నతాధికారులు అరెస్టయి విచారణ ఎదుర్కొంటున్నారు.

భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు: మంత్రి పార్థసారథి

అమరావతి:గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడమే లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

భారతి సిమెంట్‌కు రూ.165 కోట్ల లబ్ధి : జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. "రాష్ట్రానికి ఆదాయం తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బం దితో బలవం తంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది" అని పార్థసారథి విమర్శించారు.

ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యం: జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం" అని పార్థసారథి వివరించారు.

సంక్షేమం, అభివృద్ధిలో ముందున్నాం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. "జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.అన్నం పెట్టే రైతులను సైతం జగన్ మోసం చేశారని, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1600 కోట్లు చెల్లించకుండా వెళ్ళిపోయారని పార్థసారథి మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులను నాశనం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని ఐదేళ్లు వెనక్కి నెట్టిన జగన్, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టాలని చూడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ: సీఎం చంద్రబాబు

- ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటుకు సన్నాహాలు
- రాబోయే పదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, 40 వేల ఉద్యోగాలే టార్గెట్
- శ్రీకాకుళం, అనకాపల్లి, మచిలీపట్నంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదన
- రాష్ట్రంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు రాష్ట్ర తీరప్రాంతంలో లభించే విలువైన బీచ్ సాండ్ వంటి ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తద్వారా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునివ్వాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్)' ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

ఎడిటోరియల్

సామ్రాజ్యవాద యుద్ధాలకు నిరసనగా...

వెలగట్టలేని కుటుంబ శ్రమతోను, సమాన పనికి సమాన వేతనం పొందలేని వేతన బానిసత్వంలోనూ యావత్ మహిళా ప్రపంచం రోజూ యుద్ధ వాతావరణంలోనే జీవిస్తోంది. ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ దాడి మూడో ప్రపంచ యుద్ధ ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. ప్రతి సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాల్లో ముందుగా బలయ్యేది పసిపిల్లలు, స్త్రీలు మాత్రమే. ఇరాన్‌పై దాడి చేసి ఖమేనీని దారుణంగా హతమార్చడమే కాకుండా, ఒక పాఠశాలపై కురిపించిన బాంబుల వర్షంలో 165 మంది బాలికలు హతమయ్యారు. ఇక 2023 అక్టోబర్ 7న జరిగిన హమాస్ దాడికి ప్రతీకారం పేరిట గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 23 నెలల్లోనే 28 వేల మంది మహిళలు మరణించారని యూఎన్ ఉమెన్ నివేదిక స్పష్టం చేసింది. 'మిడిల్ ఈస్ట్' అనే పత్రిక 'పితృస్వామ్య సమాజంలో యుద్ధానికి అధికంగా బలయ్యేది స్త్రీలే' అని అభివర్ణించింది. ఇందులో స్త్రీలపై అత్యాచారాలు సర్వసాధారణమని స్పష్టం చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో 57 శాతం మంది ఉక్రెయిన్ పిల్లలు నిర్వాసితులయ్యారని స్పష్టం చేసింది. అందుకే 116వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం- మార్చి 8 సందర్భంగా, పశ్చిమాసియాలోని యుద్ధ బీభత్సాన్ని వ్యతిరేకిద్దాం. మొత్తం సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలనే నిలిపివేయాలని నినదిద్దాం.దాదాపు 120 సంవత్సరాల క్రితమే అమెరికన్ మహిళా కార్మికులు సమాన హక్కుల కోసం, పని గంటల తగ్గింపు కోసం క్రమంగా ఓటు హక్కు కోసం పోరాటబాట పట్టారు. ప్రపంచ కార్మిక వర్గానికి ఆశాదీపంగా 1948 లోనే కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడ్డ కాలంలోనే సావిత్రిబాయి పూలే ఆధ్వర్యంలో పూణెలో బడుగు వర్గాల బాలికలకు పాఠశాల ఏర్పడడం, మహిళా విద్యకు పునాదులేర్పరిచిందని చెప్పడం అతిశయోక్తి కాదు. వేద కాలంలోనే మైత్రి, గార్గేయ లాంటి మహిళలు విద్యను అభ్యసించినారని గొప్పగా చెప్పుకుంటున్నా, పితృస్వామ్య భారతీయ కుల--వర్గ సమాజం స్త్రీలను అధమ స్థాయిలోనికే నెడుతున్నది. అందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 'ఒక సమాజపు అభివృద్ధిని కొలవాలంటే ఆ సమాజంలోని మహిళాభివృద్ధితో సరిపోల్చాలి' అని చెప్పడం ఎంతో సరైనది. భారత రాజ్యాంగం ద్వారా ఎన్ని హక్కులు సంక్రమించినా సమాన పనికి సమాన వేతనం అనేది నేటికీ అందని ద్రాక్షగానే ఉన్నది. పైగా పని స్థలాల్లో లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, పోర్న్ సైట్స్ స్త్రీల పాలిట శాపంగా పరిణమించాయి.ప్రభుత్వాలు స్త్రీలకు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్, ఉచిత కరెంటు అంటున్నాయి. కానీ అధిక సుంకాలు, అధర్మ యుద్ధాలు సామాన్యుల నెత్తిమీద పిడుగులాగా పడుతూ అధిక ధరల రూపంలో మరింతగా విరుచుకు పడడం ఖాయం.అంతర్జాతీయంగా శ్రామిక మహిళల పోరాటాలను 1917లో రష్యాలో జరిగిన సోషలిస్టు విప్లవం, 1949లో చైనా నూతన ప్రజాస్వామిక విప్లవాలు మార్చి 8ని విశ్వవ్యాప్తం చేశాయి. కానీ దీనిని 1975లో ఆలస్యంగా గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా ఏదో ఒక పిలుపునిస్తోంది. ఐక్యరాజ్యసమితి 2026 మార్చి 8 కోసం 'రైట్స్, జస్టిస్, యాక్షన్ ఫర్ ఆల్ ఉమెన్ అండ్ గర్ల్' అంటూ పిలుపునిచ్చింది. ఇలా ఎన్ని పిలుపులిచ్చినా సంపూర్ణ ఆచరణ రూపం ధరించడం లేదు. స్త్రీ శక్తిని గుర్తించి సంక్షేమ పథకాలన్నీ స్త్రీల పేరు మీదనే ఉన్నాయి. అయితే స్థానిక సంస్థల్లో స్త్రీల రిజర్వుడ్ అధికారాలు దాదాపుగా పురుషుల అధికారాలుగానే అమలవుతున్నాయి.అందుకే స్త్రీలు సమాజ విముక్తిలో పురుషులతో భుజం కలిపి పోరాటడమే కాకుండా, పితృస్వామ్యానికి వ్యతిరేకంగానూ పోరాట జెండా ఎగరేస్తుండాలని మార్చి 8 మనకు గుర్తుచేస్తున్నది. ఈ దఫా యావత్ ప్రపంచాన్ని ప్రత్యేకించి స్త్రీలు--పిల్లల జీవితాలను నిర్దాక్షిణ్యంగా చిదిమేస్తున్న అమెరికా--ఇజ్రాయెల్ దుష్ట కూటమికి, విధ్వంసకర యుద్ధాలకు వ్యతిరేకంగా మహిళలమైన మనం పిడికిళ్ళు బిగిద్దాం.

ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం...

రాయల్ జర్నలిజం (ఎర్రబాలెం) మార్చి 10 : గ్రామానికి తారురోడ్డు మంజూరు ఎమ్మెల్యే కి గ్రామ ప్రజల ఘన సన్మానంమార్కాపురం జిల్లా కంబం మండలం ఎర్రబాలెం గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి 1 కోటి 50 లక్షల రూపాయల తో కొత్త తారురోడ్డు మంజూరు చేయించి పనులను పూర్తి చేయించారు.రోడ్డు నిర్మాణం పూర్తవడంతో గ్రామ ప్రజలు, నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ని శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 10

మత సామరస్యానికి ప్రతీకగా, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం వద్ద వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు ప్రేమతో ఇఫ్తార్ విందును వడ్డించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందును ఆరగించారు.సేవలో సాటిలేని వేగేశన ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల నియోజకవర్గంలో వేగేశన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అజరామరం. రాజకీయాలకు అతీతంగా, కేవలం సేవే పరమావధిగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రతి ఏటా రంజాన్ మాసంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇఫ్తార్ విందులను నిర్వహిస్తున్నారు. బాపట్ల పట్టణం, మండలానికి కలిపి బాపట్లలో, కర్లపాలెం మండలానికి కర్లపాలెంలో, అలాగే పిట్టలవానిపాలెం మండలానికి చందోలులో ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తూ ముస్లిం సోదరుల పట్ల తనకున్న అపారమైన గౌరవాన్ని చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనం. మన నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నాను. కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండటమే వేగేశన ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రముఖ ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే ని ఉద్దేశించి చేసిన ప్రశంసలు అందరినీ కదిలించాయి. వారు మాట్లాడుతూరాజకీయాల్లో ఎందరో నాయకులను చూశాం కానీ, నరేంద్ర వర్మ రాజు మాకు నాయకుడి కంటే ఎక్కువగా ఒక సొంత అన్నదమ్ముడిలా కనిపిస్తారు. పదవి ఉన్నా లేకపోయినా, గత కొన్ని దశాబ్దాలుగా మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ఏకైక వ్యక్తి ఆయన. వేగేశన ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు వర్ణనాతీతం.వేగేశన ఫౌండేషన్ అనేది కేవలం ఒక పేరు కాదు.. అది పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణ, కష్టంలో ఉన్నవారికి కొండంత ధైర్యం. ముస్లిం సోదరుల పట్ల ఆయన చూపిస్తున్న ఈ ఆత్మీయత, గౌరవం ఆయన సంస్కారానికి నిదర్శనం. నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి, వెన్న లాంటి ఆయన మనసు బాపట్ల ప్రజలందరికీ ఒక వరం. అల్లాహ్ ఆశీస్సులు ఆయనకు ఎప్పుడూ ఉంటాయి అని ముక్తకంఠంతో కొనియాడారు. సేవలో సాటిలేని వేగేశన సంప్రదాయంఅధికార గర్వం దరిచేరనీయకుండా, ఒక సామాన్య సేవకుడిలా స్వయంగా భోజనాలను వడ్డిస్తూ, ప్రతి ముస్లిం సోదరుడిని ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే తీరు అక్కడి వారిని మంత్రముగ్ధులను చేసింది. బాపట్ల, కర్లపాలెం, చందోలు ప్రాంతాల్లో ప్రతి ఏటా ఇఫ్తార్ విందులను నిర్వహించడం వేగేశన ఫౌండేషన్ ఒక పవిత్ర సంప్రదాయంగా మార్చుకుంది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

గత పది సంవత్సరాలుగా కోన రఘుపతి ఏమి చేశారు ?: దాత ఆశయాలను ఆచరణలో పెడతాం

రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 10: చీలు రోడ్డు సెంటర్ కి పేరం గరుడాచలం నాయుడు సెంటర్ గా నామకరణం చేసి ఆయన కీర్తిని ప్రజలకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశం అని తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి అన్నారు. మంగళవారం ఆమె కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోటి రూపాయల నిధులతో ప్రారంభించిన అపరకర్మల భవనం కాంట్రాక్టర్ నిధులు సరిపోవడంలేదని మధ్యలోనే వదిలి వెళ్ళిపోయాడని భవనం పూర్తి చేయడానికి మరో 30 లక్షల వరకు నిధులు కేటాయించాలని బాపట్ల ఎమ్మెల్యే దేవాదాయశాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన విషయాన్ని తెలియజేశారు. 10 సంవత్సరాలుగా బాపట్ల ఎమ్మెల్యేగా ఉన్న ఆయన తూర్పు సత్రాన్ని ఎందుకని అభివృద్ధి చేయలేదని నేడు నూతన తూర్పు సత్రం కమిటీ ఏర్పడి ఐదు నెలలు గడవక ముందే అభివృద్ధి జరగటం లేదంటూ ప్రజలు తమను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదన్నారు.చిలు రోడ్డు సెంటర్ కు కేపిఆర్ సెంటర్ గా నామకరణం చేయటానికి మీరు ప్రయత్నించారని గవర్నర్ గా ప్రభాకర్ రావు ఎనలేని కృషి చేశారని ఒక రాజకీయ నాయకుడిగా ఆయనను అభిమానిస్తామన్నారు. ఎటువంటి రాజకీయ స్వార్థం లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా వందల కోట్లు విలువైన భూములు దానం చేసిన పేరం గరుడాచలం నాయుడు విగ్రహం చిలురోడ్డు సెంటర్లో ఏర్పాటు చేయటం ఆ మహనీయుడికి మనందరం అందించే గౌరవమని తెలిపారు.గతంలో తూర్పు సత్రం స్థలం ఓ కాంక్రీట్ ప్లాంట్ కు లీజుకు ఇవ్వగా సదరు నిర్వాహకులు ఖాళీ చేసే సమయంలో భూమిలో ఉన్న పొడవైన స్తంభాలను తొలగించకపోవడంతో నేడు వాటి తొలగింపు అధిక ఖర్చుతో కూడినదిగా మారిందన్నారు. తూర్పు సత్రం స్థలాన్ని అభివృద్ధి చేసి సేవా కార్యక్రమాల కొరకు ఆదాయ మార్గాల కోసం అన్వేషిస్తున్నామని ఏవి ప్రారంభం కాకుండానే ప్రజలలో అపోహలు సృష్టించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలలో అపోహలు కలిగించి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలని చూడటం సరైన పద్ధతి కాదని మీడియా సమావేశంలో కోన రఘుపతి పై తూర్పుసత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి మండిపడ్డారు. అంతేకాకుండా తూర్పు సత్రం ఆస్తులను లీజుకు తీసుకొని వాటిమీద కోన రఘుపతి అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు.

ఈనెల 12న క్విస్ కళాశాలలో యూత్ పార్లమెంట్

- పోస్టర్ ఆవిష్కరించిన ఏకేయూ ఉపకులపతి డి.వి.ఆర్. మూర్తి
- మైభారత్ సహకారంతో నిర్వహణ

రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 10: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 12న వికసిత భారత్ యూత్ పార్లమెంట్ ను నిర్వహిస్తున్నట్లు క్విస్ విద్యాసంస్థల అధనేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాల్‌లో జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. "50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి: భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు" అనే అంశంపై యూత్ పార్లమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దానికి సంబంధించిన పోస్టర్ ను ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి డి.వి.ఆర్ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఇది చక్కటి అవకాశం అని ఆయన అన్నారు. ఇటువంటి ప్రజాస్వామ్య చర్చల్లో యువత భాగస్వామ్యం ఉండాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, బాధ్యతలను అర్థం చేసుకునేందుకు పార్లమెంటరీ తరహా వ్యవహారాలు, చర్చల్లో పాల్గొనడం కూడా ఎంతో ముఖ్యం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి వేదికలు విద్యార్థులకు పార్లమెంటరీ విధానాలు, పాలన, భారతదేశంలోని ప్రజాస్వామ్య సంస్థల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి సహాయపడతాయని అన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లోప్రతిభ కనబరిచే 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వ్యవస్థాపక రిజిస్ట్రార్ బి.హరి బాబు, మై భారత్ జిల్లా యువజన అధికారి ఎ.మహేందర్ రెడ్డి, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయలేస్థరం
ROYAL JOURNALISM

వడగాలులు, డీహైడ్రేషన్ వలన ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు

రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 10 : వడగాలులు, డీహైడ్రేషన్ వలన ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా తీసుకోవలసిన చర్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేందుకు రాష్ట్ర హోం మంత్రి వి.అనిత మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ తో పాటు డీఆర్వో బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అధిక ఉష్ణోగ్రతల వలన చిన్నారులకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దృష్టి సారించాలన్నారు. రోజువారీ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు మిట్ట మధ్యాహ్నం వేళలో ఎండలో పనిచేయకుండా చూడాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో త్రాగునీటికి, పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి కొరత లేకుండా దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీ ప్రదేశాలలో వాహనదారులు నిలిచి ఉండే చోట నీడ కోసం షెడ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి బోర్ల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ డిపిఎం మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావు, డీఈవో రేణుక, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్, భూగర్భ జల వనరులు, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే వేసిన పునాదులే కారణం : ఎం ఎల్ ఎ వేమీ రెడ్డి ప్రశాంతి రెడ్డి

రాయల్ జర్నలిజం (నెల్లూరు) మార్చి 10 :
సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులిభారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి అభినందనీయం అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆమె నివాసంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా విద్య కోసం

సావిత్రిబాయి పూలే చేసిన కృషిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. అడ్డంకులు, అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా మహిళలకు విద్యను అందించిన ధీశాలిగా సావిత్రిబాయి ని అభివర్ణించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే దానికి సావిత్రి బాయి పూలె వేసిన పునాదులే కారణమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సమానత్వం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాయల్ జర్నలిజం (పిట్టలవానిపాలెం), మార్చి 10
ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ గేటు వద్ద ప్రజలకు ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అలానే గ్రామస్తులు కోడి పందాలు, పేకాటలు ఇతర జూదాలకు సంబంధించిన క్రీడలు ఆడరాదని తెలియపరచనారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల చేత వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేశారు. వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు.తన ప్రసంగంలో ప్రజలు చట్టాలను పాటించి, సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ కోరారు.

ఈపూరుపాలెం పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారులు

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 10: మండలంలోని ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చి. రత్న మన్మోహన్ సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో నిర్వహిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, నిర్వహణ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్శనలో భాగంగా ఆశా డే సమావేశంలో కూడా పాల్గొని గ్రామస్థాయిలో అమలు అవుతున్న పలు ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ముఖ్యంగా అభా ఐడీ సృష్టి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు, గర్భిణీ స్త్రీల నమోదు, గర్భస్రావాల నిష్పత్తి, టీనేజ్ గర్భధారణలు, సికిల్ సెల్ అనీమియా కేసులు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే హోమ్ బేస్డ్ యంగ్ చైల్డ్ కేర్, హోమ్ బేస్డ్ న్యూ బోర్న్ కేర్ కార్యక్రమాల అమలు పరిస్థితిని పరిశీలించారు. ఖచ్చితమైన నివేదికలు, సమయానుకూల సేవలు, గ్రామస్థాయి పర్యవేక్షణ బలోపేతం చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలని బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ అధికారులను ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) కేసులకు సంబంధించిన సిద్ధత, నివేదికల వ్యవస్థపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు డీఎంహెచ్ఓ అందించారు. గారు, ప్రజలకు సమయానికి ఆరోగ్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, పిహెహెచ్ఎన్ అంజని కుమారి, హెల్త్ సూపర్వైజర్లు జయరాజ్ మార్త, షేక్ గాలిబ్, మీనా కుమారి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

తొలి తరం సంఘసంస్కర్త సావిత్రిబాయి ఫూలే

రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 10:భారతదేశ చరిత్రలో అణచివేతకు వ్యతిరేకంగా, వివక్ష లేని సమాజం కోసం అక్షరాన్నే ఆయుధంగా మలిచిన తొలి తరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని, కేవలం ఒక ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా మనువాద పితృస్వామ్య భావజాలాన్ని ధిక్కరించిన సామాజిక యోధురాలిగా ఆమె చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్య తెలియజేశారు. సంఘ సంస్కర్త, భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండలంలోని కొత్తపేటలో గల చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, కూటమి నాయకులు మమంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్షరం ముక్క రాని సావిత్రిబాయికి ఆమె భర్త జ్యోతిరావు పూలే తొలి గురువై విద్యను నేర్పించారు. 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్ర

సృష్టించారు. అంటరానితనం పేరిట విద్యకు దూరమైన దళిత, శూద్ర వర్గాల కోసం ఆమె విద్యా సంస్థలను స్థాపించి జ్ఞానాన్ని సామాన్యుడి దరికి చేర్చారు. ఆమె పోరాటం కేవలం విద్యకే పరిమితం కాలేదు. సమాజంలోని కుళ్లును కడిగేయడానికి ఆమె అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు.పురోహితులు లేని వివాహాలను ప్రోత్సహించి మనువాద ఆధిపత్యాన్ని సవాలు చేశారు. స్త్రీ వితంతువుల తలనీలాల అనాచారానికి వ్యతిరేకంగా మంగలి వారితో సమ్మె చేయించారు. గర్భం దాల్చిన వితంతువులను ఆదుకోవడానికి 'బాలహత్యా ప్రతిబంధక గృహం' స్థాపించారు.కరువు కాలంలో వేలమందికి అన్నదానం చేస్తూ, కులమతాలకు అతీతంగా పేదల ఆకలి తీర్చారు.సావిత్రిబాయి గొప్ప రచయిత్రి, కవయిత్రి. ఆమె రచనలు శ్రామిక వర్గ చైతన్యాన్ని, సామాజిక విప్లవాన్ని రగిలించాయి. "విద్యను అభ్యసించు.. స్వావలంబన సాధించు.. జ్ఞానం లేనిదే అన్నీ నశించిపోతాయి.. జ్ఞానం లేనిదే మనం మనుషులం కాము" అని ఆమె గొంతెత్తి చాటారు. ఆనాడు అగ్రవర్ణాల గుత్తాధి పత్యంలో ఉన్న విద్యకు ప్రత్యామ్నాయంగా ఇంగ్లీష్ విద్యను అభ్యసించి బానిస సంకెళ్లు తెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె కవితా సంపుటిలో కుల వివక్షను ఎండగడుతూ, సమసమాజ స్థాపన కోసం శ్రామిక వర్గాన్ని మేల్కొల్పే కవితలు ఎన్నో ఉన్నాయి. "అక్షరం – అణచివేతపై ఎక్కుపెట్టిన బాణం!", "చదువుకోకపోవడం అంటే పశువుగా మిగిలిపోవడమే.", "మనువాద అంధకారాన్ని పారద్రోలే జ్ఞాన కిరణం – విద్య.", "స్త్రీ విద్యే సమాజ ప్రగతికి అసలైన సోపానం అని ఎమ్మెల్యే అన్నారు. వివక్ష లేని సమాజం కోసం సావిత్రిబాయి బాటలో నడుద్దామని తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకే మన వార్డు మన ఎమ్మెల్యే

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 10: బాపట్ల పట్టణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన వార్డు – మన ఎమ్మెల్యే కార్యక్రమం మంగళవారం పునఃప్రారంభమైంది. తమ వార్డుకు స్వయంగా విచ్చేసిన ఎమ్మెల్యేకి ప్రజలు హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమలో భాగంగా 5వ రోజు బాపట్ల పట్టణంలోని రైలుపేట 4వ వార్డులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గల్లీ గల్లీ తిరుగుతూ

ప్రజలతో మమేకమైన వారి రోజువారీ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, సిమెంట్ రోడ్ల మరమ్మతులపై ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించారు.ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, పర్యటనలో ఉన్న మున్సిపల్ అధికారులను పిలిచి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆశయాల మేరకు, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేర్చడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వారంలో ప్రతి మంగళవారం ఒక వార్డు చొప్పున పర్యటించి, పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, చేతల్లో అభివృద్ధిని చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, యూనిట్ ఇన్ ఛార్జ్ పరిశా రమేష్ గౌడ్, వార్డ్ ప్రెసిడెంట్ అద్దంకి సోమ శేఖర్, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

రాయల్ జర్నలిజం (తర్లుపాడు) మార్చి 10 :తర్లుపాడు మండలం10వ తరగతి పరీక్షల నేపథ్యంలో 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ని స్వచ్ఛందంగా పంపిణి చేసిన సేవ స్వచ్ఛంద సంస్థడైరెక్టర్ కందుల అనిల్ కుమార్..తర్లుపాడు మండలం లోని మీర్జపేట, నాగేళ్ళాముడుపు, తాడివారిపల్లి, మరియు ఎస్ సి, బి సి హాస్టల్ నందు సుమారు 120 మంది పదవ తరగతి విద్యార్థుల కు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సల్స్, అరైజర్,చెప్పర్లు , స్కెల్స్, హాల్ టికెట్ పౌచ్లు, మొదలగు పరీక్ష సమగ్రీ ని సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంటల్ విలేజ్ ఆక్టివిటీస్ స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఉచితంగా పంపిణి చేసారు..విద్యార్థులు అందరూ ఒత్తిడి కి గురి కాకుండా, ప్రశాంతగా పరీక్షలు రాసి అందరూ వంద శాతం ఉతీర్ణత సాధించాలని సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్ ఆకాక్షించారు. కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు కిరణ్ కుమార్, శ్యాం బాబు, అన్ని స్కూల్స్ ఎచ్ ఎం లు, హాస్టల్ వర్డ్స్ ఉపాధ్యాలు విద్యార్థులు పాల్గొన్నారు.....

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

అమరావతికి బ్యాకప్‌గా.. తిరుపతిలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఏపీ సర్కారు నిర్ణయం

అమరావతి :ఏపీ ప్రభుత్వం తిరుపతిలో స్టేట్ డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.194 కోట్లతో ప్లాన్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ డేడా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో పౌరుల డేటాను భద్రంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు ఈ డేటా సెంటర్ ఏర్పాటుతో స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెబుతున్నారు.. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతిలో క్లౌడ్ సెక్యూరిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన డేటా సురక్షితంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రం ఇచ్చే నిధులతో రూ.194.60 కోట్ల వ్యయంతో తిరుపతిలో ఈ డేటా సెంటర్ (స్టేట్ డిజాస్టర్ రికవరీ సెంటర్) ఏర్పాటు చేయనున్నారు. రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో ఇప్పటికే రాష్ట్రానికి సంబంధించిన డేటా సెంటర్ ఉంది. అయితే ఒకవేళ ప్రస్తుతం ఉన్న డేటా సెంటర్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రభుత్వానికి సంబంధించిన సేవలు ఆగిపోకుండా తిరుపతిలో డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. దీనిని బ్యాకప్‌గా వినియోగిస్తారు. కొత్త డేటా సెంటర్ సొంతంగా ఉంటే ఈ-ఆఫీస్ అప్లికేషన్లు, ప్రభుత్వ వెబ్‌సైట్లు కూడా సురక్షితంగా ఉంటాయి.తిరుపతిలో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రభుత్వ శాఖలతో పాటుగా ఆ పక్కనే



ఉన్న శ్రీసిటీతో పాటూ ఇండస్ట్రియల్ ఏరియాలో కంపెనీలకు సేవలు అందించొచ్చు. అంతేకాదు ఈ డేటా సెంటర్ ఏర్పాటైతే స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయంటున్నారు. ఈ డేటా సెంటర్ ప్రాజెక్టు బూట్ మోడల్‌లో ఉంటుంది.. కేంద్ర ప్రభుత్వ పథకమైన సాస్కీ ద్వారా నిధులు సమకూరుస్తారు. మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ.194.60 కోట్లుగా ఉంది. ప్రతి ఏటా నిర్వహణకు రూ.30.15 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డేటా సెంటర్‌ను తిరుపతిలోని రేణిగుంట రోడ్‌లో ఉన్న ఐటీ పార్క్ (ఐఐడీటీ క్యాంపస్) ఏర్పాటు చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు ఎకనమిక్ రీజియన్లకు సీఈవోలను నియమించింది. అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్) సీఈవోగా పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ నియమితులయ్యారు. తిరుపతి ఎకనమిక్ రీజియన్ (టీఈఆర్) సీఈవోగా రెవెన్యూ (ఎక్సైజ్)శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనాను నియమించారు. ఈ మేరకు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 10: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ మగతాల పద్మజ మంగళవారం ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూజ కార్యక్రమం చేసి గ్రంథాలయంలో ఉన్న పుస్తక, పత్రిక, రిఫరెన్స్ విభాగం, రీడింగ్ హాలు పరిశీలించారు. గ్రంథాలయం నిర్వహణకు పలు సూచనలు చేసి ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఉన్న రికార్డు రూము పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. తదుపరి మహిళా, పిల్లల గ్రంథాలయం సందర్శించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ, గ్రంథాలయ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటరావుకు నివాళులు

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 10:ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం కంభంపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పమిడి వెంకటరావు సోమవారం మరణించగా ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు మంగళవారం వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు ఉన్నారు.

ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసులు.. వివాదానికి కారణం ఇదే..

అమరావతి :ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేయడంపై తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ లీగల్ నోటీసులు జారీ చేసింది. విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో.. ఏపీలోని సంగీత, నృత్య కళాశాలల పరీక్షల నిర్వహణ, ఫీజుల వసూలుపై ఈ వివాదం నెలకొంది. తమ పరిధిలోని సంస్థలపై ఏపీ వర్సిటీ పెత్తనం చెల్లదని తెలంగాణ స్పష్టం చేయగా.. దీనిపై ప్రభుత్వపరంగా స్పందిస్తామని ఏపీ వీసీ వెల్లడించారు.ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసులు జారీ చేయటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, పాఠశాల విద్యార్థుల ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఏపీ తెలుగు వర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు లీగల్ నోటీసు జారీ చేసింది. తమ ఆధీనంలో ఉన్న సంగీత, నృత్య పాఠశాల, కళాశాల విద్యార్థుల పరీక్షల నిర్వహణకు పరీక్ష ఫీజులు వసూలు చేయటమే కాకుండా.. పరీక్షలకు నోటిఫికేషన్ ఇవ్వటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ నోటీసులు ఇచ్చింది.తెలంగాణ-ఏపీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయినందున తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీ ఏపీలో ప్రవేశాలు నిలిపివేసింది. దీంతో ఏపీ ప్రభుత్వం అక్కడ కొత్తగా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. దీనికి వీసీగా మునిరత్నం నాయుడిని నియమించింది. అయితే సంగీత, నృత్య విద్యార్థులకు మే నెలలో పరీక్షలు నిర్వహించేందుకు వర్సిటీ ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చింది. విభజన ఇంకా పూర్తి కానందున తెలంగాణ వర్సిటీ పరిధిలోనే ఈ కాలేజీలు ఉన్నట్లు ఏపీ వర్సిటీ నోటీసుల్లో పేర్కొంది. విజయనగరం, గుంటూరు, నెల్లూరు, రాజమహేంద్రవరం, విజయవాడ, కర్నూలులో ఈ వర్సిటీ పరిధిలో స్కూళ్లు, కాలేజీలు ఉన్నాయి. ఈ మేరకు తెలంగాణ నోటీసులు పంపగా.. దీనికి ప్రభుత్వం తరఫున సమాధానం ఇవ్వనున్నట్లు ఏపీ తెలుగు వర్సిటీ వీసీ మునిరత్నం నాయుడు వెల్లడించారు.కాగా, తెలంగాణలోని తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును మారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 2024 జూన్ నెలలో అధికారికంగా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'గా ఉన్న పేరును.. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతిని ప్రతిబింబించేలా మార్చాలని ప్రభుత్వం భావించింది. తెలంగాణ వైతాళికుడు, సామాజిక సంస్కర్త, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడైన సురవరం ప్రతాపరెడ్డి గౌరవార్థం ఈ పేరును ఖరారు చేశారు. ఈ మార్పు ద్వారా తెలంగాణ భాషా, సాహిత్య రంగాలకు సురవరం చేసిన అసమాన కృషికి తగిన గుర్తింపు లభించింది.

ఏపీలో మద్యం ధరలు తగ్గించే ఆలోచనలో ప్రభుత్వం.. ఆదాయం పెంచుకోవడానికేనా!

అమరావతి :ఏపీలో మద్యం ధరల తగ్గింపు ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ప్రీమియం బ్రాండ్ల మధ్యం ధరల్ని తగ్గించాలని ఎక్సైజ్ శాఖ అదికారులు ప్రతిపాదించారట. ఈ అంశంపై త్వరలోనే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రంలోకి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విచ్చలవిడిగా వస్తుండటంతో ఆదాయం తగ్గుతోంది. అందుకే ధరలు తగ్గించాలని భావిస్తున్నారట. అయితే ధరల తగ్గింపుపై క్లారిటీ రావాల్సి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియం బ్రాండ్ల మద్యం ధరలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రీమియం లిక్కర్ ధరలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం ఉందట. దీనికి తోడు కొంతకాలంగా రాష్ట్రంలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ హవా పెరిగిందట. ఉదాహరణకు తెలంగాణలో విదేశీ లిక్కర్ బాటిల్ ధర రూ.22వేలు ఉంటే.. ఏపీలో రూ.25 వేల వరకు అమ్ముతున్నారట.. అలా బ్రాండ్‌ను బట్టి ప్రీమియం లిక్కర్ ధర మారుతోంది. పొరుగు రాష్ట్రాల్లో ప్రీమియం లిక్కర్ ధరలు తక్కువగా ఉండటంతో.. ఏపీలో అమ్మకాలు తగ్గాయట. ప్రీమియం బ్రాండ్ల లిక్కర్ అమ్మకాలు పెరగాలంటే.. ధరలు తగ్గాలనే ప్రతిపాదనలు వచ్చాయట. ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం.ప్రీమియం లిక్కర్ ధరల తగ్గింపు నిర్ణయాన్ని రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి ఆమోదిస్తే ధరలు తగ్గుతాయంటున్నారు. ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే 20 ప్రీమియం బ్రాండ్ల మధ్యం ధరలు తగ్గనున్నాయని చెబుతున్నారు. అప్పుడు రాష్ట్రంలో ఆదాయం పెరుగుతుంది అంటున్నారు. ఒకవేళ ఏపీ ప్రభుత్వ ప్రీమియం లిక్కర్ ధరలు తగ్గిస్తే ఒక్కో బాటిల్‌పై రూ.2వేల నుంచి రూ.3వేల వరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రీమియం లిక్కర్ ధరల తగ్గింపుపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లిక్కర్ పాలసీని పూర్తిగా మార్చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం షాపుల్ని ప్రభుత్వం నడిపించగా.. కూటమి ప్రభుత్వం మళ్లీ టెండర్ల విధానాన్ని తీసుకొచ్చింది. దాదాపు 40 బ్రాండ్ల మద్యం ధరల్ని కూడా తగ్గించారు.. అయితే ప్రీమియం బ్రాండ్ల ధరలు మాత్రం తగ్గించకపోవడంతో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ విచ్చలవిడిగా

వస్తోందని చెబుతున్నారు. ఈ ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోల్పోతోంది. అందుకే ప్రీమియం బ్రాండ్ల ధరల్ని తగ్గించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అయితే వైన్ ధరలు కూడా తగ్గించే అవకాశాలు ఉన్నాయంటున్నారు.ఏదైనా రాష్ట్రంలో మద్యం విక్రయించాలంటే ప్రభుత్వానికి ఎక్సైజ్ డ్యూటీతో పాటూ పన్నులు చెల్లించాలి. ఆ పన్నులు చెల్లించకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తే దానిని నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అంటారు.. ఇది చట్టరీత్యా నేరం. కొన్ని రాష్ట్రాల్లో మద్యం ధరలు తక్కువగా ఉంటాయి.. అందుకే అక్కడ తక్కువ ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారు.

విశాఖ వెళ్లేవారికి సరికొత్త థ్రిల్.. రుషికొండలో పారా మోటార్ విన్యాసాలు మళ్లీ ప్రారంభం

విశాఖపట్నం: విశాఖపట్నంలో పారా మోటార్ విన్యాసాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి నెలలో పారా మోటార్ ఆగిపోగా.. సోమవారం నుంచి మళ్లీ విన్యాసాలు ప్రారంభించారు. రుషికొండ బీచ్‌లో ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పారా మోటార్ అందుబాటులో ఉంటుంది. మొత్తం నాలుగు పారా మోటర్లు అందుబాటులో ఉంటాయి. పిల్లలు, పెద్దలకు టికెట్ ధరను రూ.3వేలుగా నిర్ణయించారు. ఆ సమీపంలోనే టికెట్లు కూడా జారీ చేస్తారు.విశాఖపట్నం వెళ్లే పర్యాటకులకు తీపికబురు చెప్పింది టూరిజం శాఖ. రుషికొండ తీరంలో అలా ఆకాశంలో విహరిస్తూ సరికొత్త అనుభూతిని పొందేందుకు పారా మోటార్ విన్యాసాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. నగరానికి వచ్చే పర్యాటకుల కోసం.. ఏపీ పర్యాటకశాఖ అనుమతితో.. ఓ ప్రైవేట్ సంస్థ గతేడాది నవంబర్‌లో ఈ పారా మోటార్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. పర్యాటకులు కూడా రుషికొండ బీచ్‌లో పారా మోటార్ విన్యాసాలు చేస్తూ చిల్ అయ్యారు. కానీ ప్రైవేట్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ముగియడంతో పాటుగా ఇతర కారణాలతో గత నెల నుంచి నిలిపివేశారు.విశాఖపట్నంలో రుషికొండ తీర ప్రాంతానికి పర్యాటకులు భారీగా తరలివస్తుండటంతో మళ్లీ పారా మోటార్ మళ్లీ అందుబాటులోకి వచ్చింది. భద్రతా చర్యలతో మళ్లీ పారామోటార్ విన్యాసాలు ప్రారంభమయ్యాయి. ప్రతి రోజూ (వారం మొత్తం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పారా మోటార్ అందుబాటులో ఉంటుంది. మొత్తం నాలుగు పారా మోటార్లు అందుబాటులో ఉన్నాయి.. వేర్వేరుగా పైలట్ కూడా ఉంటారు. వీరితో పాటుగా నిపుణులు, సహాయక సిబ్బంది 10మంది వరకు ఉంటారు.ముందు జాగ్రత్తగా ట్రిప్‌కు వెళ్లే ముందు పారా మోటార్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే విన్యాసాలకు అనుమతిస్తారు. ఈ పారా మోటార్‌కు టికెట్ ధరను రూ.3వేలుగా నిర్ణయించారు.. 5 కిలో మీటర్ల వరకు వెళ్లొచ్చు. ఐదేళ్ల వయసుపైన ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. రుషికొండ బీచ్ హెలిప్యాడ్ దగ్గర రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి పారా మోటార్ కోసం టికెట్లు ఇస్తున్నారు.విశాఖపట్నం వెళ్లేవారికి కైలాసగిరిలో గ్లాస్ బ్రిడ్జి కూడా మంచి టూరిజం స్పాట్. రూ.7 కోట్లతో ఈ బ్రిడ్జిని ఏర్పాటు చేశారు.. జర్మనీ నుంచి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును తెప్పించి ఈ బ్రిడ్జిని నిర్మించారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు.. ఒకేసారి 40మంది పర్యాటకులు బ్రిడ్జిపైకి ఎక్కొచ్చు. బలమైన గాలులు వీచినా తట్టుకునేలా నిర్మించారు. ఇటు కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా ముగింపు దశకు వచ్చింది.

ఏపీలో పంచాయతీల పునర్ వర్గీకరణ.. మొత్తం 4 కేటగిరీలుగా విభజన, కొత్తగా రూర్బన్ పంచాయతీలు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గ్రామ పంచాయతీలకు సంబంధించి నూతన సంస్కరణలను తీసుకొచ్చింది. గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణను ప్రతిపాదించగా.. తాజాగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందే. ఈ మేరకు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను నాలుగు కేటగిరీలుగా విభజించారు. కొత్తగా రూర్బన్ పంచాయతీలు వచ్చాయి. నాలుగు కేటగిరీలలో జనాభా ఎంతమంది ఉండాలి.. వార్షిక ఆదాయం ఎంత ఉండాలో నిర్ణయించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణ కు అనుమతించింది.. వర్గీకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణ జనాభా, ఆదాయం ఆధారంగా ఉంటుంది. ప్రస్తుతం మూడు రకాలుగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి.. ఇకపై అవి నాలుగు రకాలు కానున్నాయి. కొత్తగా రూర్బన్ పంచాయతీని తీసుకొచ్చింది ప్రభుత్వం.. కొత్తగా తీసుకొచ్చిన రూర్బన్ పంచాయతీలో పట్టణ తరహాలో సదుపాయాలు కల్పిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల పునర్ వర్గీకరణ వివరాలు ఇలా ఉన్నాయి.రూర్బన్ పంచాయతీలలో10 వేలకు పైగా జనాభా ఉంటారు.. వార్షిక ఆదాయం రూ.కోటి కంటే ఎక్కువ ఉండాలి. అదే గిరిజన ప్రాంతాల్లో జనాభా 5 వేల కంటే ఎక్కువ ఉండాలి. రెండోది గ్రేడ్-1 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 3 వేల నుంచి 10 వేల మధ్య ఉంటారు. పంచాయతీ వార్షిక ఆదాయం రూ.30 లక్షల కంటే ఎక్కవ.. రూ.కోటి కంటే తక్కువగా ఉండాలి. అదే గిరిజిన ప్రాంతాల్లో జనాభా 2,500 నుంచి 5వేల మధ్యలో ఉంటే చాలు. మండల ప్రధాన కేంద్రం పంచాయతీ గ్రేడ్-1 కిందకు రానుంది. మూడోది గ్రేడ్-2 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 2 వేల కంటే తక్కువమంది ఉంటారు. అదే గిరిజన ప్రాంతాల్లో అయితే 1,500 నుంచి 2వేల లోపు జనాభా ఉండాలి. నాలుగోది గ్రేడ్-3 పంచాయతీలు.. ఇక్కడ జనాభా 1,500 కంటే తక్కువ ఉంటారు. ఇలా మొత్తం నాలుగు రకాలుగా పంచాయతీల పునర్ వర్గీకరణ చేశారు.ఏపీ ప్రభుత్వం



గ్రామ పంచాయతీల పునర్ వర్గీకరణలో కొత్తగా తీసుకొచ్చి రూర్బన్ పంచాయతీలో పట్టణ తరహాలో సదుపాయాలు ఉండాలని.. ఆ దిశగా ప్లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే అధికారుల కమిటీ ఓ రిపోర్ట్ తయారు చేసింది.. పంచాయతీల పునర్ వర్గీకరణను ప్రతిపాదించింది. ఇప్పుడు ఆ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మొత్తం మీద ఏపీ సర్కార్ పంచాయతీల పునర్ వర్గీకరించింది.

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ROYAL JOURNALISM

ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసులు.. వివాదానికి కారణం ఇదే..

హైదరాబాద్: : ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేయడంపై తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ లీగల్ నోటీసులు జారీ చేసింది. విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో.. ఏపీలోని సంగీత, నృత్య కళాశాలల పరీక్షల నిర్వహణ, ఫీజుల వసూలుపై ఈ వివాదం నెలకొంది. తమ పరిధిలోని సంస్థలపై ఏపీ వర్సిటీ పెత్తనం చెల్లదని తెలంగాణ స్పష్టం చేయగా.. దీనిపై ప్రభుత్వపరంగా స్పందిస్తామని ఏపీ వీసీ వెల్లడించారు.ఏపీ తెలుగు వర్సిటీకి తెలంగాణ వర్సిటీ లీగల్ నోటీసులు జారీ చేయటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల, పాఠశాల విద్యార్థుల ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఏపీలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఏపీ తెలుగు వర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు లీగల్ నోటీసు జారీ చేసింది. తమ ఆధీనంలో ఉన్న సంగీత, నృత్య పాఠశాల, కళాశాల విద్యార్థుల పరీక్షల నిర్వహణకు పరీక్ష ఫీజులు వసూలు చేయటమే కాకుండా.. పరీక్షలకు నోటిఫికేషన్ ఇవ్వటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ నోటీసులు ఇచ్చిందితెలంగాణ– ఏపీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయినందున తెలంగాణలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీ ఏపీలో ప్రవేశాలు నిలిపివేసింది. దీంతో ఏపీ ప్రభుత్వం అక్కడ కొత్తగా పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. దీనికి వీసీగా మునిరత్నం నాయుడిని నియమించింది. అయితే సంగీత, నృత్య విద్యార్థులకు మే నెలలో పరీక్షలు నిర్వహించేందుకు వర్సిటీ ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చింది. విభజన ఇంకా పూర్తి కానందున తెలంగాణ వర్సిటీ పరిధిలోనే ఈ కాలేజీలు ఉన్నట్లు ఏపీ వర్సిటీ నోటీసుల్లో పేర్కొంది. విజయనగరం, గుంటూరు, నెల్లూరు, రాజమహేంద్రవరం, విజయవాడ, కర్నూలులో ఈ వర్సిటీ పరిధిలో స్కూళ్లు, కాలేజీలు ఉన్నాయి. ఈ మేరకు తెలంగాణ నోటీసులు పంపగా.. దీనికి ప్రభుత్వం తరఫున సమాధానం ఇవ్వనున్నట్లు ఏపీ తెలుగు వర్సిటీ వీసీ మునిరత్నం నాయుడు వెల్లడించారు.కాగా, తెలంగాణలోని తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును మారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 2024 జూన్ నెలలో అధికారికంగా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం'గా ఉన్న పేరును.. తెలంగాణ అస్తిత్వం, సంస్కృతిని ప్రతిబింబించేలా మార్చాలని ప్రభుత్వం భావించింది. తెలంగాణ వైతాళికుడు, సామాజిక సంస్కర్త, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడైన సురవరం ప్రతాపరెడ్డి గౌరవార్థం ఈ పేరును ఖరారు చేశారు. ఈ మార్పు ద్వారా తెలంగాణ భాషా, సాహిత్య రంగాలకు సురవరం చేసిన అసమాన కృషికి తగిన గుర్తింపు లభించింది.

హైదరాబాద్‌లో మరో కల్తీ ముఠా.. కల్తీ నూనెలు, గోధుమ పిండి.. రూ.22 లక్షల సరుకు సీజ్

హైదరాబాద్: హైదరాబాద్‌లో మరో కల్తీ ముఠా గుట్టు రట్టయింది. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి.. వాటిని మార్కెట్లలో ఫేక్ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న ముఠాలో ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ నూనెలు, గోధుమ పిండి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే ఆ ఆహార పదార్థాలను సీజ్ చేశారు. ఆ సరుకు విలువ దాదాపు రూ.22 లక్షల వరకు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.హైదరాబాద్‌లో మరో కల్తీ ముఠా.. కల్తీ నూనెలు, గోధుమ పిండి.. రూ.22 లక్షల సరుకు సీజ్(ప్రస్తుతం మార్కెట్‌లో దొరికే చాలా వస్తువులు కల్తీకి గురవుతున్నాయి. వస్తువుల సంగతి పక్కన పెడితే ఆహార పదార్థాలను కల్తీ చేయడం వల్ల ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తినే తిండి కూడా కల్తీ కావడంతో.. జనం అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో చేరడం, చనిపోవడం జరుగుతోంది. చిన్న పిల్లలు తాగే పాల దగ్గరి నుంచి ఇంట్లో వాడే నూనెల వరకు అన్నింటినీ కల్తీ జరుగు తోంది. ఇలాంటి ముఠాలను ఎప్పటికప్పుడు పోలీసులు పట్టుకుని.. వారికి కఠిన శిక్షలు విధిస్తున్నప్పటికీ పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్ నగరంలో మరో కల్తీ ముఠా బయటికి వచ్చింది.గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ నూనె లు, గోధుమ పిండి తయారీని శేరిలింగంపల్లి ఎస్ఓటీ పోలీసులు పట్టుకు న్నారు. కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి.. వాటిని ఈ ముఠా మార్కెట్‌లో విక్రయిస్తున్న ట్లు పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలి వట్టినాగులపల్లి ప్రాంతంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న శ్రీ జస్నాత్ ట్రేడర్స్ అనే దుకాణంపై ఎస్వోటీ పోలీసులు దాడి చేశారు. గడువు ముగిసిన పలు రకాల కంపెనీల వంట నూనెలను సేకరించి.. వాటిని సోయాబీన్ నూనెతో కలిపి కల్తీ నూనె తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఆ దుకాణ యజమాని రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిగా పేర్కొన్నారు.ఇలా తయారు చేసిన కల్తీ నూనెను రాజ్ గోల్డ్ పామ్ ఆయిల్, గోల్డ్ ఫేస్ లైట్, గోల్డ్ డ్రై, హెల్త్ కేర్, గోల్డ్ ఫ్రెష్, నంది ప్యూర్ పూజా ఆయిల్ అనే రకరకాల పేర్లతో మళ్లీ ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నట్లు గుర్తించారు. ఇక గడువు ముగిసి, రకరకాల కంపెనీలకు చెందిన గోధుమ పిండిని కూడా సేకరించి జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా పేరుతో మళ్లీ ప్యాక్ చేసి విక్రయిస్తున్నట్లు ఈ తనిఖీల్లో తేలింది.ఎస్వోటీ పోలీసులు చేసిన ఈ దాడిలో మొత్తం 5,026 లీటర్ల కల్తీ వంట నూనెను సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ.10,55, 460 ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో 5,192 కిలోల గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపుగా రూ.3,11,520 ఉంటుందని అంచనా వేశారు. వీటితోపాటు శ్రీ జస్నాత్ కంపెనీకి సంబంధించిన పలు వస్తువులను కూడా సీజ్ చేశారు. వెయింగ్ మెషిన్, ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ పిండి ఫిల్టర్ మెషిన్, ఖాళీ సంచులు, మొబైల్ ఫోన్లు, 07 ఖూ 2884 నంబర్ టెంపో ట్రాలీని కూడా పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. సీజ్ చేసిన మొత్తం వస్తువుల విలువ రూ.22 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

సైబర్ క్రైమ్‌పై అస్త్రం.. ఫ్యూచర్ రెడీ పోలీసింగ్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్: భవిష్యత్తులో రాబోయే 25 ఏళ్ల సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీసు శాఖ 'ఫ్యూచర్ రెడీ' కావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐ టెక్నాలజీ వినియోగం, సైబర్ క్రైమ్ నియంత్రణ, ఐసీసీసీ (×జజజ) అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ వ్యవస్థలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని, నిధులకు కొరత లేదని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన కార్యాచరణపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పోలీసుశాఖకు సూచించారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్ 2026 కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఫ్యూచర్ రెడీ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. పోలీసింగ్‌కు సంబంధించి భవిష్యత్తులో చేపట్టాల్సిన మార్పులు, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల ఆవశ్యకతను సీఎం దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త తరహా నేరాలు పెరగకుండా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. నేరాలను నిరోధించడం, నేరస్థులను త్వరగా గుర్తించడానికి ఏఐ టెక్నాలజీని వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. 'శాంతి భద్రతలు కాపాడటంలో దేశంలో తెలంగాణ ఒక మెరుగైన రాష్ట్రంగా గుర్తింపు పొందింది. అందుకు పోలీసు శాఖను అభినందిస్తున్నా. అయితే, 2047 లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా ఎంపవర్ కావలసిన అవసరం ఉంది. ఫ్యూచర్ రెడీ కోసం పోలీసు శాఖ చేసిన ప్రతిపాదనలు, అనుసరించాల్సిన విధానం, దానికి చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శితో కూడిన కమిటీని నియమిస్తాం. ఆర్థిక, న్యాయ, సాంకేతిక, పరిపాలన పరమైన అంశాలను చర్చించిన తర్వాత చట్టరూపం కల్పించే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది.పోలీసు శాఖను ఎంపవర్ చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడంలో ఇబ్బంది లేదు. కానీ ఫలితాలొచ్చే విధంగా ఆ నిధులు సద్వినియోగం అవుతాయన్న ఒక విశ్వాసం కల్పించాలి. మనకున్న ఫిజికల్ క్రైమ్, మన ఎకోసిస్టమ్ ఆధారంగా మాన్యువల్స్ రాసుకున్నాం. ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పులొచ్చాయి. నేర స్వరూపమే పూర్తిగా మారిపోయింది. సైబర్ క్రైమ్, డ్రగ్స్ వంటి కొత్త సమస్యలొచ్చాయి. పోలీసు అధికారులు మొట్టమొదట సమస్య ఏంటో అర్థం చేసుకోగలగితే సగం సమస్య పరిష్కారమైనట్టే. సమస్య అర్థంకానప్పుడు వేగంగా పరిష్కరించాలని ప్రయత్నించినా ప్రయోజనం ఉండదు. ఉద్యోగం వచ్చింది కదా అని సమాజంతో పనిలేదన్న భావన రావొద్దు. బాధ్యత మరింతగా పెరిగిందని గుర్తించాలి. ఉద్యోగం వచ్చిందని ఆటో మోడ్‌లోకి వెళ్లి రిలాక్స్ అయ్యారంటే నష్టం జరుగుతుంది. ప్రజలు సమస్య వచ్చినప్పుడు మొట్టమొదటగా సహాయం కోసం చూసేది పోలీసుల వైపే. అది పోలీసుల్లోని మంచి తనం కావొచ్చు. వ్యవస్థ కావొచ్చు. తీవ్రవాదం లేదా ఇతర సమస్యలను ఎదుర్కొనడానికి గ్రేహౌండ్స్, ఆక్టోపస్, నార్కోటిక్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఇలా రకరకాల వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం.సిబ్బంది విషయంలోనూ అనేక సమస్యలున్నాయి. తక్కువ జనాభా ఉన్న ప్రాంతానికి ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతానికి ఒకే విధంగా సిబ్బంది కేటాయించడంకన్నా జనాభా ప్రాతిపదికన సిబ్బంది రేషనలైజేషన్‌పై ఆలోచనలు చేయండి. శాఖాపరంగా చర్చించుకుని మానవ వనరులను ఒక పద్ధతి ప్రకారం వినియోగించుకోవాలి. ఒక పర్పస్ కోసం ఒక ఫోర్స్‌ను తయారు చేసిన తర్వాత ఆ పర్పస్ పరిష్కారమైన తర్వాత ఆ ఫోర్స్‌ను ఇతరత్రా వినియోగించడంపై సమీక్ష చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడమే కాకుండా నేర పరిశోధన, ఇతరత్రా పోలీసు శాఖలో ఉన్న సమాచారానికి సంబంధించిన డేటాను ×జజజ కంట్రోల్ రూమ్‌తో కనెక్ట్ చేయాలి. ఏ పోలీస్ స్టేషన్‌లో ఏ సమాచారం కావాలన్నా నిమిషాల్లో ఆన్‌లైన్‌లో పొందే విధంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకునేలా ఉండాలి.' అని సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు.

ఖమ్మంలో హైడ్రామా.. జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్ట్



హైదరాబాద్: ఖమ్మంలో వెలుగుమట్ల భూముల వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. బాధితులకు న్యాయం చేయాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దీక్ష చేపట్టగా.. ఇవాళ ఉదయం పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. వందల మంది పోలీసులతో ఖమ్మంలోని దీక్షా శిబిరానికి చేరుకొని బలవంతంగా అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆమెను హైదరాబాద్ తరలిస్తున్నారు.ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది. పది రోజుల క్రితం భూదాన్ భూముల్లో ఇండ్లు కట్టుకున్న పేదలను ప్రభుత్వం ఖాళీ చేయించింది. అవి ప్రభుత్వ స్థలాలని చెబుతూ.. రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఇండ్లను నేలమట్టం చేశారు. దీంతో బాధితులకు న్యాయం చేయాలంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐకాస రాష్ట్ర ఛైర్మన్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం రాత్రి నుంచి ఖమ్మంలో నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారి దీక్షను అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అనంతరం ఖమ్మం నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. తనను అరెస్ట్ చేసినా.. దీక్ష కొనసాగిస్తానని కవిత స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతానన్నారు.కాగా, ఖమ్మంలో అర్ధరాత్రి హైడ్రామా చోటు చేసుకుంది. బాధితులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించే వరకు తన దీక్ష విరమించేదే లేదని కవిత స్పష్టం చేశారు. భూదాన్ భూమిలో ఏళ్లుగా జీవిస్తున్న పేదలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి కూల్చేసిన చోటే బాధితులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీక్ష శిబిరానికి వందల సంఖ్యలో బాధితులు చేరుకుంటుండటంతో పరిస్థితి చేయిదాటిపోతుందని భావించి పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఖమ్మం సీపీ ఆధ్వర్యంలో దీక్ష శిబిరాన్ని 600 మంది పోలీసులు చుట్టుముట్టారు. కవిత దీక్షను భగ్నం చేశారు.ఈ క్రమంలో పోలీసులు, బాధితుల మధ్య తోపులాట జరిగింది. ఈ ఘర్షణ వాతావరణంలో విధుల్లో ఉన్న ఒక మహిళా కానిస్టేబుల్ తీవ్ర అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయింది. చివరకు పోలీసులు కవితను, ఆమె అనుచరులను బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం 6 గంటల సమయంలో కవిత, విశారదన్, ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై ఖమ్మం ఏసీపీ స్పందిస్తూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న మహిళా పోలీసులపై దాడులకు పాల్పడ్డారని వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.కాగా, వెలుగమట్ల బాధితులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి, తుమ్మల ఇటీవల హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి కొందరు నాయకులు అమాయకులైన పేదలకు కట్టబెట్టారని చెప్పుకొచ్చారు. అర్హులైన పేదలకు న్యాయం చేస్తామని.. వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ డిపిఆర్ రెడీ.. 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం, ప్రత్యేకతలివే..

హైదరాబాద్: మూసీ నది పునరుజ్జీవనంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బాపూఘాట్ వద్ద రూ. 400 కోట్లతో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టును చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు సంబంధించిన డీపీఆర్ రెడీ అయింది. 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం, మ్యూజియం, 'లండన్ ఐ' తరహాలో చరఖా రంగుల రాట్నం ఈ ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణలు. మూసీ నదిపై 15 వంతెనలు, సైక్లింగ్ ట్రాక్‌లు, బోటింగ్, పర్యాటక హంగులను ఏర్పాటు చేస్తూ డీపీఆర్ సిద్ధం చేశారు.హైదరాబాద్ నగర నడిబొడ్డున ప్రవహించే మూసీ నదిని అందంగా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మురుగు, వ్యర్థాలతో ప్రవహిస్తున్న మూసీ నదిని ప్రపంచ స్థాయి పర్యాటక, ఆర్థిక కేంద్రంగా మార్చటమే లక్షంగా సర్కార్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టింది. ఈ చర్యలో భాగంగా.. బాపూఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌ను సైతం చేపడుతోంది. ఈ మేరకు తాజాగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(వీ=ాణజూ) డీపీఆర్‌ను సిద్ధం చేసింది. బాపూఘాట్ వద్ద 150 మీటర్ల ఎత్తులో గాంధీ విగ్రహం నిర్మాణం కానుంది. మూసీ నదికి రెండు వైపులా విశాలమైన రోడ్లు, నది పొడవునా ఆకట్టుకునే పార్కులు ఏర్పాటు కానున్నాయి.బాపూఘాట్ వద్ద ప్రభుత్వానికి 60 ఎకరాల భూమి భూమి ఉంది. ఇందులో 34 ఎకరాల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు రాబోతుంది. 100 మీటర్ల ఎత్తు వరకు పలు అంతస్తుల్లో టవర్ కట్టి అందులో సమావేశ గదులు, మ్యూజియం, గాంధీ చరిత్రపై ప్రదర్శనశాల, కార్యాలయాలు ఏర్పాటు చేస్తారు. ఈ టవర్‌పై 35–50 మీటర్ల ఎత్తున గాంధీ విగ్రహం కొలువుదీరనుంది. గాంధీ విగ్రహం వెనుక లండన్ థేమ్స్ నది ఒడ్డున కనిపించే 'లండన్ ఐ'ను పోలిన రంగుల రాట్నం ఏర్పాటు చేయనున్నారు. గాంధీ స్మృతుల్లో ఒకటైన చరఖాను తలపించేలా ఈ నిర్మాణం కనిపించనుంది. పక్కనున్న 98 ఎకరాల డిఫెన్స్ భూములను సేకరించే ప్రక్రియ ప్రస్తుతం పురోగతిలో ఉందని అధికారులు చెబుతున్నారు.మూసీలో నిత్యం మంచినీటిని ప్రవహింపజేయడంతోపాటుగా నదికి రెండు వైపులా ఉన్న పరీవాహక ప్రాంతాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మట్టత్తంగా 15 వంతెనలు నిర్మిస్తారు. ఒకవైపు 100 అడుగుల రోడ్డు, మరోవైపు 80 అడుగుల రోడ్డు నిర్మించనున్నారు. దాంతో పాటుగా కాలిబాట, సైక్లింగ్ ట్రాక్, ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తారు. నదిలో పూడికను తొలగించి, అంచులను సరిచేసి కొన్ని ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేస్తారు. పిల్లల పార్కులు, హోటళు ్ల, వేడుకలు నిర్వహించుకునేలా యాంఫీ థియేటర్లు ప్రాజెక్టులో భాగం కానున్నాయి. మూడు, నాలుగు చోట్ల చిన్నపాటి ఆనకట్టలనూ కూడా నిర్మిస్తారు. గాంధీ సరోవర్‌లో బోటింగ్ సదుపాయం కూడా ఉండనుంది.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయలే స్వరం
ROYAL JOURNALISM

Bangladesh on edge: Election deadlock sparks tensions

Key power centers are issuing conflicting ultimatums, while suspicions of delay, conspiracy, and unrest simmer just beneath the surface. With Yunus' interim Government under increasing pressure and opposition factions threatening agitation, Bangladesh appears poised for a showdownIs turmoil brewing in Bangladesh? According to a report in The Daily Star of May 28, 2025, Muhammad Yunus, on a four-day visit to Japan at the time of writing, told former Japanese prime minister and Japan-Bangladesh Parliamentary Friendship League President, Taro Aso, that elections to Bangladesh's National Parliament will be held by June 2026, under any circumstance. Yunus, who, as chief adviser, is the head of Bangladesh's interim Government, had further said that the interim administration was focusing on three priorities — reforms, the trials of the perpetrators of political violence and the forthcoming national elections.According to a report in the Dhaka Tribune of the same date, echoing Yunus, his press secretary, Shafiqul Alam, said after his meeting with Taro Aso, that Yunus was moving forward with three specific agendas — reform, trial (of fascist elements), and election. "He will announce a specific date for the elections once everything is ready."On the other hand, addressing virtually from London, a rally organised by three front organisations of the Bangladesh Nationalist Party (BNP) — the Chhatra Dal, the Jubo Dal and the Swechhasebak Dal — the party's acting chairman, Tarique Rahman, said on May 28, "We call on the interim Government: national elections must be held by this December." Emphasising that elections must take place "within this timeframe," he asked his "dear countrymen" to prepare to ensure that national elections were held by December. Alleging that certain factions within the Government were conspiring to delay the elections, he added, "It appears that efforts to stall the upcoming election have already begun. The future of the election seems entangled in endless debates over so-called minor and major reforms. People are beginning to believe that these reform discussions are merely tactics to buy time, and that some within and outside the interim Government may have ulterior motives."Earlier, addressing virtually a discussion marking the 18th anniversary of the founding of the National People's Party in Dhaka, on May 25, 2025, he had called for constructive criticism of the Government, irrespective of whether it was an elected Government, an interim Government or a caretaker Government.The country's people were not at the mercy of the Government, which must fulfil their legitimate demands.According to a report published in Prothom Alo English, the English language edition of Bangladesh's leading Bengali daily, Prothom Alo, General Waker-Uz-Zaman, the country's Chief of Army Staff, had said during an address to Bangladesh Army officers of different ranks stationed in Dhaka, on May 21, 2025, that the next national election should be held by December 2025. Noting that his stance on the issue remained unchanged, he added that it was the right of an elected Government to determine the country's future course.General Waker-Uz-Zaman also stated that a decision regarding the transfer of the control of the New Mooring Container Terminal (NCT) at Chattogram port to foreign entities, should be taken by a political Government, which should also decide on facilitating the establishment of a humanitarian corridor for the passage of aid to Myanmar's Rakhine state. Regarding the much-vaunted reforms, he said he had no idea of what they were as he was not consulted about them. The National Citizen Party, established on February 28, 2025, by the students who were at the forefront of the movement that ousted Sheikh Hasina, is apparently in no hurry to hold the elections. According to a report in The Daily Star of April 17, 2025, Nahid Islam, the party's convenor, told the press in Dhaka on April 16, that the administration was helping the BNP and free and fair elections were not possible under it. He also said that his party sought fundamental reforms leading to qualitative changes in the state. Moving towards elections without structural changes would be dangerous for the country and his party would have to consider whether to participate in such an election or not. According to another report in The Daily Star of April 21, 2025, Nasiruddin Patwari, the NCP's Chief Coordinator, who met Bangladesh's Chief Election Commissioner (CEC) at the head of a delegation of his party, had urged him to hold the election only after the full implementation of electoral reforms, which should be possible under the timeframe suggested by Yunus. Other NCP leaders have said that elections should be held only after the trial and punishment of Sheikh Hasina and other Awami League leaders (whom they have proclaimed mass murderers).Clearly, there are two divergent positions — one by Yunus and the student leaders, and the other by the BNP and the Bangladesh Army — on the timing of the elections. The Jamaat-e-Islami Bangladesh, extremely close at one time to the BNP when it had two important ministers in the coalition Government headed by its leader, Begum Khaleda Zia, is leaning towards Yunus, stating the latter's choice of the time for the next parliamentary elections was acceptable to it.The party, which is in close touch with other fundamentalist Islamic political organisations and parties like the Hefazat-e-Islam and Islami Andolan Bangladesh, is clearly keeping its options open. On the other hand, relations between Yunus, the BNP and the army are not of the friendliest kind. Aligned with Yunus is the Council of Advisers running the interim Government and the National Citizen Party. Things are turning increasingly nasty. According to a report in Dhaka Tribune, Zainul Abedin Farroque, a member of the BNP Chairperson's Advisory Council, told a rally on March 12, 2025, that the new party (NCP) was now trying "to create chaos to delay the election...

The evolution of state-controlled humanity

Today, as predictive policing, biometric surveillance, and algorithmic profiling silently erode human dignity, we must confront a stark truth: the architecture of inhumanity has evolved, not ended Last week, Japan released the service records of officers and soldiers before its defeat in 1945, made public on May 15 by the country's National Archives. The documents revealed that some personnel were assigned to clandestine units in China: one in Nanjing, identified as Unit 1,644, and another in Guangzhou, numbered 8,604. The military personnel in these units reportedly conducted bacteriological experiments on human subjects. Until now, only Unit 731, located near Harbin — now in China's Heilongjiang province — was known for carrying out such activities from 1938 until the end of the Second World War." The service records confirm the existence in China of a network of units conducting these experiments and coordinating their activities," explained Katsuo Nishiyama, emeritus professor at Shiga University of Medical Science and a specialist in Japan's imperial-era biological weapons programmes. Units 1,644 and 8,604 — with the one in Nanjing being the largest — were overseen, like Unit 731, by the Tokyo-based Epidemic Prevention and Water Purification Department.Their primary activity reportedly involved experimenting on humans to enable Japan to develop biological weapons, in flagrant violation of the 1925 Geneva Protocol prohibiting chemical and biological warfare. Yet the significance of this week's release gains graver depth when juxtaposed with the declassified "Top Secret" CIA correspondence from 1947, in which Shiro Ishii — the commanding figure of Unit 731 — is directly implicated in aerial dispersion of plague-infested fleas and cholera bacteria over Chinese cities.In one instance, 70 kilograms of typhoid and five kilograms of cholera bacilli were manufactured and released by Ishii and 100 subordinates in Hangzhou. In another, experiments using anthrax and plague bacilli on condemned Manchurian prisoners were personally supervised by Ishii and his staff. The American legal section in Tokyo, reporting these atrocities, concluded that Ishii's group had likely violated rules of land warfare but crucially, advised no prosecutions, citing the need for corroboration.That corroboration never came. What did come was immunity, offered quietly by US occupation authorities in exchange for data. There is an unsettling quality to the revelation, not because it surprises us, but because it reminds us of how efficiently modern states have learned to obscure their darkest pursuits behind the sterile veneer of bureaucratic documentation. We are no longer startled by the grotesque — we are merely resigned to its recurrence. What Unit 731, and now Units 1,644 and 8,604, represent is not merely historical horror but the forebear of a continuously evolving paradigm of institutionalised cruelty — an apparatus where the individual ceases to be human and is instead transmuted into a datum, a utility, a variable in a clandestine calculus of power.The atrocities committed by these units were not anomalies of madness; they were clinically executed projects of rationalised inhumanity. Vivisections without anaesthesia, frostbite studies on bare limbs, forced plague infections, weaponisation of cholera through aerial dispersal — these were not the sadistic whims of deranged soldiers but calculated scientific undertakings, sanctioned at the highest echelons of military command. When former assistants recall slicing open conscious prisoners as a matter of scientific routine, when the nomenclature of "maruta" — wooden logs — is used to refer to living human beings, we are not witnessing a collapse of civilisation but its macabre reconfiguration. The human subject was rendered not just disposable, but conceptually void. There was no crime, for there was no victim — merely an object, a component, a specimen. It would be a profound error to treat this as a pathology unique to Imperial Japan. State-



sponsored erasure of personhood is not a historical relic. It is a modality — mutable, adaptive, and increasingly sophisticated. Where once scalpels and serums sufficed, today's instruments of control are algorithms, neural interfaces, predictive policing matrices and biometric surveillance. The sinews of tyranny have grown digital. The terror of Unit 731 was visceral, it bled, it screamed. The terror of the modern surveillance state is silent and seamless. It categorises rather than dissects, but the telos remains the same: to redefine the human not as a sovereign moral entity, but as an input to a system. The apotheosis of the state is not its capacity to kill, but its ability to render lives irrelevant except as data points. Drones do not deliberate the value of human life; they execute based on geofenced logic. Predictive policing does not inquire about innocence; it infers guilt from behaviour correlations.Social credit systems do not discern the soul of a citizen; they tabulate conformity and punish deviation. These are not speculative dystopias. They are extant practices, legitimised under the aegis of security, efficiency, and progress. The biologically programmed disregard for ethical limits seen in Unit 731 found its outrageous apogee in a scalpel carving through living flesh. Today, that disregard finds new form in facial recognition systems that can trigger detainment for dissent, in AI models that silently filter refugees from digital asylum queues, and in neural marketing that subtly hijacks cognition to monetise impulse. What distinguishes today's iteration of state violence is its ideological hygiene.The horror is antiseptic and anonymised. Whereas Ishii's atrocities left charred remnants and eyewitnesses, our age's ethical transgressions are encoded in machine learning protocols, buried in terms and conditions, and obfuscated by the language of optimisation. We no longer need euphemisms like "maruta" — the human subject disappears not through crude renaming but through the algorithmic excision of identity itself. Japan's post-war evasion of justice for Unit 731 exemplifies how historical crimes are not merely covered up, but strategically repurposed.The US, in its Cold War paranoia, traded immunity for Ishii's "research". Here, too, lies a universal pattern: when power converges with information, morality is sidelined. And yet, a culture that never reckons with its past cannot apprehend the shape of its future. The denial of Unit 731's legacy, the institutional amnesia surrounding the biological experimentation programmes, and the deliberate reintegration of war criminals into academic and industrial life — all these signal a deeper malaise. It is not just that crimes were committed, but that the moral infrastructure of accountability was never built.The machinery of forgetting was as meticulous as the machinery of death. Today, this machinery has been automated. Today, individuals face a state that no longer relies on physical force but on predictive data and emotion recognition. Borders are controlled by neural networks, and social order is shaped by engagement metrics.Our right to privacy fades daily through devices we willingly carry. We live in an age where code, not just Governments, defines us — deciding mortgages, profiling travellers, and monitoring communities. These informational eugenics focus on behaviour, not biology, with efficiency replacing cruelty. Sove reignty now lies in modelling and controlling life, where humans are measured by machines beyond our understanding.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

WAVES 2025: Redefining global media diplomacy

WAVES weaves together storytelling, technology and international cooperation to reshape the global media and entertainment. This summit marks a decisive leap into a future where India leads with innovation, cultural capital and strategic foresightCome May 1st, India has truly arrived with the WAVES Entertainment Summit being held in Mumbai from 1st to 4th of May 2025. The summit echoes the vision envisaged in 2019 by PM Modi in his speech at the inauguration of the National Museum of Indian Cinema; highlighting Indian cinema as a powerful medium of global outreach and soft power, calling it a “silent force” that shapes global perceptions and connects cultures. He emphasised cinema’s potential to promote film tourism, inviting international filmmakers to explore India’s diverse landscapes. The design of WAVES is an unusual convergence of like-mindedness of M&E stakeholders; individuals or institutions that think alike in carving out a landscape that will be suited for the global fraternity responsible for creating content and its consumption. WAVES 2025 brings a bold new phase of soft power diplomacy, focusing on transformative and technology-driven partnerships. Innovation in this segment is bound to create a new buzz for foreign policy tie-ups, carried forward on the wings of emerging tools such as Artificial Intelligence (AI), Virtual Reality (VR), and immersive content ecosystems. The diverse participation at WAVES will open unprecedented avenues for multilateral cooperation and dialogue across critical areas of knowledge sharing, media engagement, storytelling ecosystems, and digital co-productions. It provides India with an unparalleled opportunity to assert global leadership in the creative domain; by fusing its creativity quotient, strategic foresight, and cultural capital into a soft power matrix that fosters goodwill and purposeful international collaboration.At the heart of WAVES 2025 lies its evocative tagline: “Connecting Creators, Connecting Countries”, a bold declaration of India’s intent to reposition itself as a global M&E powerhouse. As a summit that seeks to reimagine communication diplomacy, one of its most awaited outcomes is the WAVES Declaration, a visionary charter that could reshape the media discourse globally.Rarely has a platform attempted to knit together creativity, business, leadership, and soft power into a cohesive global identity. But WAVES seeks to do just that, with a Global Media Dialogue, a declaration of shared values, and a structured roadmap for the M&E industry that reflects the ethos of a borderless, tech-enabled, creatively interconnected world. The declaration will place communication-clear, coherent, and collaborative-at the centre of a new global information order, founded on equity, access, equality, and participation.WAVES has quietly but effectively given a new meaning to soft power diplomacy wherein all constituents that create charisma associated with knowledge sharing and storytelling play a critical role in bilateral or multilateral cooperation. It would be appropriate to mention that diplomacy will adorn new wings of change based on creativity, innovation and the spirit of collaboration. WAVES will truly be the “Mahakumbh” of ideas, opportunities, experiences and knowledge sharing.The philosophical underpinning of WAVES 2025 can be distilled into the 7 Cs of Communication: Clarity, Conciseness, Concreteness, Correctness, Coherence, Completeness, and Courtesy. These seven pillars not only ensure effective storytelling but serve as diplomatic principles guiding cross-border media collaboration. They offer a timeless framework as we enter an era where communication is the new currency of power, diplomacy, and development.With narratives shaping geopolitics, trade, and international perception, there is a pressing need for a Global Media Charter, a binding commitment from nations to protect freedom of creative expression, foster diverse storytelling, and ensure ethical media practices. WAVES 2025 can be the birthplace of this transformative shift. In a world increasingly governed by digital influence and algorithmic reach, a unified declaration will help navigate the ethical dilemmas of deepfakes, information disorder, and cultural homogenisation. It’s not just about content anymore; it’s about cultural continuity, technological responsibility, and global unity through creative collabor ation.WAVES isn’t just about short-term buzz, it’s about building something lasting. It understands that media and entertainment (M&E) isn’t a quick fix but a long-term strategic play.

Reclaiming our humanity: A call to connection in a fragmented world

Amid global turmoil, Danish explorer Thor Pedersen’s journey to every country without flying stands as quiet proof that kindness and shared humanity endure — even in the unlikeliest places. It’s a story of contrast, conviction, and hopeSeptuagenarian Dr Iain McGilchrist, a world-renowned philosopher, psychiatrist and neuroscientist, recently addressed a symposium titled The Future of Humanity, where he delved into some of the most pressing questions at the heart of our existence-the existence of what is good, beautiful, and true. Reflecting on his lifetime, he observed that these fundamental transcendental values have been increasingly sidelined, decried, debased, and even destroyed. “It is not just that we are distracted from the truth,” he noted, “but we demand protection from it, lest it hurt us-in case life itself hurts us.”This observation resonates deeply in a world increasingly perceived as unkind, unfeeling, and unconcerned, where the very essence of humanity-compassion, love, and concern-seems to be vanishing at an alarming rate.In our hyper-competitive socio-political environment, every sphere of life-familial, social, professional, and spiritual-is under strain. Systems meant to support them are collapsing. Yet amid this bleakness, glimmers of hope remain. One such beacon is a traveller’s journey-marked by twists, encounters, and insights, offering a powerful affirmation of the human spirit.Take the journey of Thor Pedersen, a Danish explorer. Thor is the only person in history to travel to every country in the world without flying. Between 2013 and 2023, he visited over 200 nations-India being his 168th-using only ships, trains, buses, and other ground or sea-based transport. His journey was more than a feat of endurance; it became a profound exploration of humanity, transcending borders, cultures, and beliefs.At the heart of his experience lay a simple truth: “People are just people.” Wherever he went, he met ordinary people living ordinary lives-finding joy in food, music, and sports, and valuing safety and stability over political and religious divides. Across



every border he crossed, he was met with kindness and generosity. Strangers offered him meals, shelter, contacts, translations, or simply a smile when he needed it most-true to the spirit of our shared humanity.His realisation deepened when he observed: “If we reduce people to numbers and statistics, we create distance and lose empathy. Divide and conquer is an age-old strategy, and it works well-but at what cost? We can keep dividing the world until, eventually, we all sit alone.”However, the Danish globetrotter’s voyage was not without challenges. He encountered a few unpleasant incidents and individuals along the way, threatened by drunk, armed, and hostile men, battling cerebral malaria, and being held at gunpoint. While all this, however, did not dishearten him, we are reminded of Gandhiji’s profound words: “You must not lose faith in humanity. Humanity is like an ocean; if a few drops of the ocean are dirty, the ocean does not become dirty.”

Thor’s journey, devoid of privilege and elitism-underscores vital truths:

a) Even if gentleness and kindness seem to be in decline, they continue to thrive quietly at the grassroots.

b)Though humanity struggles to find its rightful place in a world consumed by the relentless pursuit of power, pleasure, and profit, it is not lost - only marginalised.

c) As we glamorise wealth, we risk losing the very qualities that define us as human-compassion, care, and cooperation.History bears witness to countless individuals who, in moments of crisis, be it accidents, tragedies, or desperate need - step forward uninvited, saving lives and rekindling faith in humanity. Though often overlooked, their actions quietly pull humanity back from the brink.That said, the world remains enmeshed in grave, interconnected crises-war, inequality, poverty, climate change-all demanding collective will. Sadly, world leaders, despite their promises, continue to ignore the catastrophic plight of millions. As they routinely gather to design an ostensibly better future, they remain either unable or unwilling to respond-revealing not just a failure of meaningful action, but a failure of intent.

Grim Realities

For long, we have viewed the world as manipulable and controllable-ripe to be bent to our will. Therefore, few doubt that many crises plaguing our world are not mere accidents of fate or unavoidable circumstances; they are often the deliberate outcomes of power-driven agendas. Fueled by greed, ruthless self-interest, and an insatiable thirst for domination, these forces ignite brutal conflict, widespread deprivation, environmental devastation, racism, and religious extremism-creating a reality steeped in suffering and division.Poverty, an affront to human dignity, heightens vulnerability to abuse. Tied to climate change, it’s set to intensify-new research led by Dr Timothy Neal (University of New South Wales) warns the average person could be 40% poorer if global temperatures rise by 4°C.Shockingly, those who hold power-whether in struggling countries, developing economies, or even the most developed nations-have often abandoned humanity as the foundation of governance. Opportunistic toxic politics and hybrid forms of authoritarianism continue to destroy the sacred ground of human dignity, pushing aside the cardinal principle that must guide all leadership: People Over Everything.Even the COVID-19 crisis-exposing vulnerabilities and inequities-failed to instil lasting solidarity. Human dignity remains dispensable.What of more grim realities? According to the Geneva Academy, more than 45 armed conflicts are currently raging across the Middle East and North Africa. Africa follows closely, with over 35 non-international armed conflicts (NIACs). Asia remains a battleground for 19 such conflicts, while Europe contends with seven.Bleak as it may seem, this is a call to action-one urging us to deepen our commitment to humanistic values, where every life is worthwhile, wanted, and welcomed.While it may be simplistic to expect everything to align perfectly with the humanistic way, it is crucial to recognise the deeper causes of suffering, distress, and anguish within the fabric of human society-locally, nationally, and globally. In an age of deep disillusionment, we must remember: the world is not merely a map of borders, but a shared home.As Professor Harvey Whitehouse of Oxford reminds us: “Remembering that we are all related and experience many of the same challenges could be the key to solving global problems-from intergroup conflicts to poverty and the climate crisis.”What kind of world do we want to live in? If we fail to address this, we risk sliding into a soulless existence-a world full of people, yet empty of humanity. We may exist, but we will not truly live. The degradation of humanity is not inevitable. Though messiness and imperfection are part of what makes us human, it is in our ability to reclaim substantive conversation and enrich our relationships, based on humanistic virtues. Our hearts and minds-feeling, willing, knowing, sensing-must not grow numb to the suffering that surrounds us. We must not be swayed by eloquent words, empty rhetoric, or the shallow display of symbolism. Only through real, tangible action can we reclaim what is slipping away-the very essence of our shared humanity.The imperative of our times: Reawakening our humanity — Embracing what matters most-People, planet, and our shared future.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM



సూర్యకుమార్ యాదవ్ కు ఐసీసీ అనూహ్య షాక్..!

స్వదేశంలో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అసాధారణ విజయాలతో భారత్ ను టైటిల్ విజేతగా నిలిపిన కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కు 48 గంటల్లోనే ఐసీసీ అనూహ్య షాక్ ఇచ్చింది. తన నాయకత్వ ప్రతిభతో టీమిండియాకు స్వదేశంలో తొలిసారి టీ20 వరల్డ్ కప్ టైటిల్ లభించడంలో కీలక పాత్ర పోషించిన సూర్య కుమార్ యాదవ్ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇలాంటి సమయంలో జైషా నేతృత్వంలోని ఐసీసీ మాత్రం భారీ షాక్ ఇచ్చి అభిమానుల్ని సైతం నిరాశపరిచింది.ఐసీసీ తాజాగా టీ20 ప్రపంచ కప్ 2026 టీం ఆఫ్ ది టోర్నమెంట్ ను ప్రకటించింది. ఇందులో టోర్నీ ఆద్యంతం మెరుగైన ప్రతిభ చూపిన క్రికెటర్లకు చోటు కల్పించింది. ఎప్పటిలాగే ఫైనల్ ముగిసిన ఒక రోజు తర్వాత టోర్నమెంట్ టీం ఆఫ్ ది టోర్నమెంట్‌ను విడుదల చేసింది. ఇందులో నలుగురు భారతీయులకు చోటు దక్కింది. అయితే ఇందులో సూర్యకుమార్ మాత్రం లేదు.ఐసీసీ ప్రకటించిన ఈ వరల్డ్ కప్ జట్టుకు దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్ ఐడెన్ మార్ క్రమ్ ను కెప్టెన్ గా ఎంపిక చేశారు.దిగ్గజ క్రికెటర్ ఇయాన్ బిషప్, నటాలీ జెర్మనోస్, బ్రాడ్ కాస్టర్ ఇయోన్ మోర్గాన్, ఐసీసీ ప్రతినిధి గౌరవ్ సక్సేనా స్పోర్ట్స్ జర్నలిస్ట్ రెక్స్ క్లెమెంటైన్ ఈ జట్టును ఎంపిక చేశారు. అయితే ఈ జట్టులో సూర్య కుమార్ యాదవ్ కు చోటు దక్కకపోవడానికి ప్రధాన కారణం కెప్టెన్సీలో మెరుగ్గానే ఉన్నా సొంత ఆటతీరులో మాత్రం ఆతను విఫలం కావడమే కారణంగా తెలుస్తోంది. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పతనం నుంచి సూర్యకుమార్ అజేయంగ 84 పరుగులు చేసి భారత్‌ను కాపాడాడు. కానీ తర్వాతి మ్యాచ్‌లలో మాత్రం 12, 32, 34, 18, 33, 18, 11, 0 స్కోర్లు చేశాడు.ఈ వరల్డ్ కప్ టీమ్ ఎలెవన్ లో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్, భారత వికెట్ కీపర్ కమ్ ఓపెనర్ సంజూ శ్యాంసన్, మరో స్టార్ ఆటగాడు ఇషాన్ కిషన్, దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్ క్రమ్, భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, ఇంగ్లండ్ ఆల్ రౌండర్ విల్ జేక్స్, విండీస్ ఆల్ రౌండర్ జేసన్ హోల్డర్, భారత పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, దక్షిణాఫ్రికా పేసర్ లుంగి ఎంగిడి, ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్, జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ, 12వ ఆటగాడిగా షాడ్లే వాన్ షాల్విక్ ఎంపికయ్యారు.

టీం ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా, ఒక్కొక్కరికి ఎంతంటే..!

ప్రపంచ విజేతగా నిలిచిన టీం ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టీ20 ప్రపంచ కప్ లో వరుసగా రెండో సారి ఛాంపియన్ గా అవతరించి టీం ఇండియా కొత్త రికార్డు నెలకొల్పింది. అహ్మదాబాద్ లో జరిగిన ఫైనల్ లో న్యూజీలాండ్ పైన ఏకపక్షంగా విజయం సాధించి.. మూడో సారి ప్రపంచ కప్ ను సొంతం చేసుకుంది. దీంతో.. ఇప్పటికే విజేతకు దక్కాల్సిన ప్రైజ్ మనీ ఐసీసీ ప్రకటించింది. తాజాగా టీం ఇండియా కు బీసీసీఐ భారీ నజరానా అందించేందుకు సిద్ధమైంది. టీం సభ్యులను అభినందించింది.టీ20 ప్రపంచ కప్ లో విజేతగా నిలిచిన టీం ఇండియాకు వరుసగా నజరానాలు అందుతున్నాయి. ప్రపంచ విజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ 3 మిలియన్ అమెరికన్ డాలర్లను బహుమతిగా ఇచ్చింది. మన భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.27.48 కోట్లు. గత వరల్డ్ కప్‌తో పోలిస్తే ఈసారి ప్రైజ్ మనీ దాదాపు రూ.4 కోట్లు పెరగడం విశేషం. ఇక రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు దాదాపు రూ.14.65 కోట్లు దక్కాయి. ఫైనల్లో ఓడినప్పటికీ, టోర్నీ ఆద్యంతం అద్భుతంగా ఆడినందుకు కివీస్‌కు ఈ భారీ మొత్తం లభించింది. కాగా.. ఇప్పుడు టీమ్ఇండియా టీ20 ప్రపంచ కప్ గెలిచిన నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత జట్టుకు రూ.131 కోట్ల నజరానాను ప్రకటించింది. ఈ మొత్తం టీం సభ్యులకు అందనుంది. టీంతో పాటుగా సహాయక సభ్యులు.. సపోర్టింగ్ స్టాఫ్ ను బీసీసీఐ అభినందించింది.కాగా, ప్రపంచ కప్ లో ఆడిన జట్లకు ఐసీసీ నగదు కానుకలను ప్రకటించింది. సెమీ ఫైనల్ వరకు వచ్చి తృటిలో ఫైనల్ చేరలేక పోయిన ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకు ఐసీసీ తలా రూ.7.24 కోట్లు అందజేసింది. ఇక సూపర్ 8 దశకు చేరుకుని వెనుదిరిగిన జట్లు కూడా నగదు బహుమతులు అందుకున్నాయి. పాకిస్థాన్, జింబాబ్వే, శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఒక్కో జట్టుకు రూ.3.48 కోట్లు చొప్పున ప్రైజ్ మనీ దక్కింది. గ్రూప్ స్టేజ్ దాట లేకపోయిన ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, కెనడా, యూఏఈ, యూఎస్ఏ, నెదర్లాండ్స్, స్కాట్లాండ్, నేపాల్, ఐర్లాండ్, ఇటలీ, ఒమన్, నమీబియా.. మొత్తం 12 జట్లకు ఐసీసీ ఒక్కో జట్టుకు రూ.2.29 కోట్లు పంపిణీ చేసింది. ఆస్ట్రేలియా లాంటి దిగ్గజ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే వెనుదిరగడం అందరినీ ఆశ్చర్యపరి చినప్పటికీ, వారికి కూడా ఐసీసీ తగిన నజరానాను అందించింది. 2026 టీ20 వరల్డ్ కప్ కేవలం ఆట పరంగానే కాదు, ఆదాయం పరంగా కూడా జట్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టింది

పోలిశెట్టి ట్రెండ్ అవ్వడానికి కారణమిదేనా?

టాలివుడ్ లో తనదైన కామెడీ టైమింగ్, నేచురల్ యాక్టింగ్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి. తక్కువ సినిమాలతోనే ఎక్కువ ఎఫెక్ట్ చూపించే హీరోగా పేరు తెచ్చుకున్నారు. కొత్త కథలు, విభిన్న పాత్రలు ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రతి సినిమా ద్వారా ఎంటర్టైన్మెంట్ అందిస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు.కెరీర్ స్టార్టింగ్ లో వచ్చిన ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ చిత్రంతో క్రైమ్ కామెడీ జానర్ కు కొత్త ఊపు తీసుకొచ్చారు. ఆ సినిమాలో ఆయన యాక్టింగ్, టైమింగ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. తర్వాత విడుదలైన జాతిరత్నాలు సినిమాతో మాస్ ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించారు. అనంతరం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి చిత్రంతో క్లాస్, మల్టీప్లెక్స్ ప్రేక్షకులను కూడా అలరించారు.ఇటీవల సంక్రాంతి సందర్భంగా విడుదలైన అనగనగా ఒక రాజు సినిమాతో మరోసారి విజయాన్ని అందుకున్నారు. ఇందులో గోదావరి ప్రాంత యువకుడిగా ఆయన చేసిన పాత్రకు మంచి రెస్పాన్స్ లభించింది. ఇలా వరుసగా భిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నవీన్ పోలిశెట్టి తదుపరి ప్రాజెక్టులపై కూడా ఆసక్తి నెలకొంది.అయితే కొన్నిరోజులుగా నవీన్ పోలిశెట్టి సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన సినిమాల వల్ల కాదు.. టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి వేడుక కారణంగా నవీన్ పేరు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో షేర్ అవుతున్నాయి.విరోష్ పెళ్లి వేడుకలో నవీన్ పోలిశెట్టి సందడి ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రత్యేకమైన అవుట్ ఫిట్ లో వచ్చిన ఆయన ఈవెంట్ కు వచ్చిన గెస్టులతో సరదాగా ముచ్చటిస్తూ కనిపించారు. పలువురు సినీ తారలతో కలిసి ఫోటోలు దిగుతూ, నవ్వుతూ, హగ్స్ ఇస్తూ, అందరితో ఆప్యాయంగా మాట్లాడారు. ఆ ఫన్ మూమెంట్స్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి.అంతేకాకుండా నెట్టింట తరచూ ట్రెండింగ్ లో ఉండే స్టార్ కిడ్ అల్లు అయాన్ తో నవీన్ చేసిన కామెడీ అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా ఇలాంటి వీడియోలు, ఫోటోలు మీడియా ద్వారా బయటకు వస్తాయని చాలా మంది భావిస్తారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం నవీన్ పోలిశెట్టికి ప్రత్యేకంగా పర్సనల్ ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఉంటారట.ఆయన ఎక్కడికి వెళ్లినా వారు వెంటనే వెళ్లి అక్కడి ఫన్ మూమెంట్స్ ను చిత్రీకరిస్తారని టాక్ వినిపిస్తోంది. తర్వాత ఆ వీడియోలు, ఫోటోలు పీఆర్ టీమ్ ద్వారా సోషల్ మీడియాలో షేర్ చేస్తారని అంటున్నారు. అందువల్ల నవీన్ పోలిశెట్టి మూమెంట్స్ ఎక్కువగా వైరల్ అవుతుంటాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో అందుకే ఆయన తరచూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో కనిపిస్తారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

మాస్ మహారాజ్‌తో మిల్కీ బ్యూటీ రీయూనియన్?

టాలీవుడ్‌లో మాస్ మహారాజ్‌గా అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రవితేజ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఆయన ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో వార్తల్లో నిలుస్తున్నారు. డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న ఇరుముడి అనే సినిమాలో రవితేజ నటిస్తున్నారు. ఈ సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి చర్చకు దారితీసింది. ఈ సినిమాకు సంబంధించిన తాజా బజ్ ఇప్పుడు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది.సినీ వర్గాల్లో వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ సినిమాలో కీలక పాత్ర కోసం మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా పేరుని పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు జరుగుతున్నాయని సమాచారం. ఈ వార్త నిజమైతే, చాలా కాలం తర్వాత రవితేజ, తమన్నా జోడీ మళ్లీ తెరపై కనిపించే అవకాశం ఉంటుంది. వీరిద్దరూ ఇంతకు ముందు బెంగాల్ టైగర్ సినిమాలో కలిసి నటించి ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. ఆ సినిమాలో వీరి కెమిస్ట్రీకి మంచి రెస్పాన్స్ రావడంతో, మళ్లీ ఈ జంట స్క్రీన్‌పై కనిపిస్తే ఫ్యాన్స్ కు మరో ట్రీట్‌గా మారే అవకాశముంది.ప్రస్తుతం తమన్నాకు పాన్ ఇండియా స్థాయిలో మంచి క్రేజ్ ఉంది. ముఖ్యంగా ఇటీవల ఆమె వివిధ భాషల్లో చేస్తున్న ప్రాజెక్ట్‌లు, అలాగే ఓటీటీ మరియు కమర్షియల్ సినిమాల్లో కనిపిస్తున్న పాత్రలు ఆమెకు మరింత గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో ఆమె ఇరుముడి ప్రాజెక్ట్‌లో భాగమైతే, ఆ క్రేజ్ సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. భారీ స్థాయి కమర్షియల్ సినిమాలను తెరకెక్కించడంలో ఈ బ్యానర్‌కు ఉన్న అనుభవం దృష్ట్యా ఇరుముడి కూడా భారీ స్థాయిలో రూపొందే అవకాశముంది. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు జి.వి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే అనేక భాషల్లో మంచి ఆదరణ పొందింది. అందువల్ల ఈ సినిమాకు మ్యూజిక్ కూడా ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.డైరెక్టర్ శివ నిర్వాణ తన సినిమాల్లో ఎమోషన్స్ కు ఎక్కువ ప్రాధాన్యమిస్తారనే పేరుంది. కుటుంబ సంబంధాలు, ప్రేమ, భావోద్వేగాలు కలిసిన కథలను ఆయన ప్రత్యేకమైన శైలిలో తెరకెక్కిస్తారు. అదే స్టైల్‌ను కొనసాగిస్తూ ఇరుముడి సినిమాను కూడా మంచి ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఓ వైపు తన స్టైల్ లో ఎమోషన్స్ ను మేళవిస్తూనే, మరో వైపు రవితేజకు సరిపోయే మాస్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా కథను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తం మీద స్టార్ కాస్ట్, క్రేజీ కాంబినేషన్, ప్రముఖ బ్యానర్ కలవడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇక తమన్నా కూడా ఈ ప్రాజెక్టులో జాయిన్ అయితే, ఇరుముడిపై ఆసక్తి మరింత పెరగడం ఖాయమని చెప్పాలి. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఫైట్ మాస్టర్‌తో గోపీచంద్ క్రేజీ ప్రాజెక్ట్!

టాలీవుడ్ స్టార్ హీరోల్లో రేసులో వెనకబడి ఉన్న స్టార్ గోపీచంద్. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ఈ హీరో గత కొంత కాలంగా భారీ కమర్షియల్ బ్లాక్ బస్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. హీరోగా కెరీర్ ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కమర్షియల్ స్టార్‌ల జాబితాలో చేరలేకపోతున్నారు. టీ.కృష్ణ వారసుడిగా అరంగేట్రం చేసినా మొదట్లో చూపించిన స్థాయిలో వేగం చూపించలేకపోతున్నారు. సక్సెస్‌లు కూడా అదే స్థాయిలో ఆయనతో దోబూచులాడుతున్నాయి.తన తరువాతే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోలంతా రేసులో ఓవర్ టేక్ చేసేసి ముందుకు దూసుకుపోతున్నా గోపీచంద్‌కు మాత్రం కాలం కలిసి రావడం లేదు. దీంతో ఇప్పటి వరకు స్టార్స్ జాబితాలో చేరే కమర్షియల్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకునే పనిలో ఉన్నారు. –ఘాజీ– ఫేమ్ సంకల్ప్ రెడ్డితో ప్రస్తుతం ఓ భారీ సినిమాకు శ్రీకారం చుట్టారు. ఇది గోపీచంద్ నటిస్తున్న 33వ సినిమా. దీన్ని భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. సంకల్ప్ రెడ్డి –ఘాజీ– తరువాత మళ్లీ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోయారు.దీంతో ఈ సారి ఎలాగైనా షూర్ షాట్ బ్లాక్ బస్టర్‌ని ఖాతాలో వేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్రయత్నాల్లో భాగంగా ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. రీతువర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. 25 రోజుల పాటు క్లైమాక్స్‌ని షూట్ చేయబోతున్నారు. దీనికి ముగ్గురు ఫైట్ మాస్టర్లు వర్క్ చేస్తున్నారు. సంకల్ప్, గోపీచంద్ గత చిత్రాలకు పూర్తి భిన్నంగా హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీ ఇంటర్వెల్ బ్యాంగ్ కూడా సరికొత్తగా ఉంటుందని తెలుస్తోంది.ఇదిలా ఉంటే ఈ మూవీతో పాటు గోపీచంద్ మరో భారీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఈ మూవీ ద్వారా క్రేజీ ఫైట్ మాస్టర్ వెంకట్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. గోపీచంద్‌ని దృష్టిలో పెట్టుకునే సరికొత్త నేపథ్యంలో ఆయన కథని రాసుకున్నారట. ఇటీవలే ఆయనకు వినిపించడం, ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం జరిగిందని తెలిసింది. ఈ భారీ యాక్షన్ డ్రామాని –యాత్ర– మూవీని నిర్మించిన 70 ఎం.ఎం బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించనున్నారు.దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టిన టీమ్ ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ని జూన్ నుంచి ప్రారంభించాలని ప్లాన్ చేస్తోందట. ఇందులో గోపీచంద్‌కు జోడీగా నటించే హీరోయిన్ ఎవరు? కీలక పాత్రల్లో ఎవరెవరు నటిస్తారు? వంటి వివరాలతో పాటు సాంకేతిక నిపుణుల వివరాల్ని టీమ్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM